తిరుపతి - చిత్తూరు
తెలుగు జాతీయ దినపత్రిక
వార్త





## మాజీ మేయర్ కఠారి అనురాధ దంపతుల హత్య కేసు
# ఇద్దరు నిందితుల బెయిల్ పిటీషన్లు రద్దు

చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

చిత్తూరు మాజీ మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌ల హత్య కేసులో నిందితులుగా వున్న ఇద్దరి బెయిల్ పిటీషన్లను రాష్ట్ర హైకోర్టు గురువారం కొట్టివేసింది. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ కార్యాలయంలో 2015 నవంబర్ 17వ తేదీ మాజీ మేయర్ కఠారి అనురాధ, ఆమె భర్త కఠారి మోహన్‌ను కత్తులతో పొడిచి హత్య చేశారు. దీనిపై చిత్తూరు వన్‌టౌన్ పోలీసులు 23 మంది నిందితులను గుర్తించి వారిపై కేసులు నమోదు చేశారు. వీరిలో ఇప్పటికే 20 మంది నిందితులకు హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. ఈ కేసులో ఎ1గా వున్న చింటూ అలియాస్ చంద్రశేఖర్‌తో పాటు ఎ3గా వున్న మంజునాథ్, ఎ4గా వున్న జయప్రకాష్ రెడ్డిలకు మాత్రం బెయిల్ రాలేదు. ఈ క్రమంలో మంజునాథ్, జయప్రకాష్‌రెడ్డిలు తమకు బెయిల్ మంజూరు చేయాలని రాష్ట్ర హైకోర్టులో పిటీషన్లు దాఖలు చేశారు. ఈ పిటీషన్లపై గురువారం విచారించిన హైకోర్టు వీరిద్దరికి బెయిల్‌ను తిరస్కరిస్తూ నిర్ణయం తీసుకొంది.

## ఎస్వీమ్యూజియంకు చారిత్రక శిల్పాలు



తిరుపతి, అక్టోబర్ 13ప్రభాతవార్త దాదాపు వందేళ్ళకుపైగా చరిత్ర ఉన్న ఆధ్యాత్మికనగరం తిరుపతిలోని టిటిడి పాతహుజూర్ ఆఫీసు చారిత్రక కట్టడాలుగా పరిగణించాలని టిటిడి జెఇఓ సదాభార్గవి అధికారులకు సూచించారు. తిరుపతిలోని ఎస్వీ మ్యూజియం భవనంలో శిల్పకళాశాలకు చెందిన పురాతన శిల్పాలు, ఇతర చారిత్రక శిల్పాలు ఉంచేందుకు అవసరమైన విధంగా మరమ్మతులు చేయాలని ఆదేశించారు. ఈ పరిశీలనలో టిటిడి అధికారులు ఉన్నారు.

## స్వర్ణరథంపై
# గణనాథుడు విహారం





కాణిపాకం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

కాణిపాకం వరసిద్ధి వినాయకస్వామివారి దేవస్థానంలో స్వామివారు గురువారం సాయంత్రం ఉభయదేవేరులతో కలసి స్వర్ణరథంపై ఆలయ నాలుగు మాడా వీధుల్లో విహరిస్తూ భక్తులను కనువిందు చేశారు.ప్రతి నెలా పౌర్ణమి అనంతరం చతుర్థి రోజున స్వామివారికి స్వర్ణరథోత్సవం నిర్వహించడం ఆనవాయితీగా వస్తోంది. ఈమేరకు ఆలయంలో స్వామివారికి సంకటహర చతుర్థి వ్రతం నిర్వహించగా సాయంత్రం స్వర్ణ రథోత్సవం అత్యంత ఘనంగా నిర్వహించారు. ఈసందర్భంగా సిద్ధి, బుద్ధి సమేత గణనాథుని ఉత్సవమూర్తులను సర్వాంగ సుందర ంగా అలంకరించి మిరమిట్లు గొలుపుతున్న స్వర్ణరథంపై వుంచి ప్రత్యేకపూజలు నిర్వహించారు. అనంతరం భక్తుల గణేష్ నామస్మరణలు, మంగళ వాయిద్యాల నడుమ మాడా వీధుల్లో ఊరేగించారు. ఈకార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ మోహన్‌రెడ్డి, ఏఈఓ విద్యా సాగర్‌రెడ్డి, సూపరెండెంట్ కోదండపాణిలతో పాటు ఆలయ అధికారులు, అర్చకులు, వేదపండితులు, వివిధ ప్రాంతాల నుండి వచ్చిన భక్తులు పాల్గొన్నారు.

# పారిశుద్ధ్య లోపం: దోమల వీరవిహారం

## జ్వరాలతో వణుకుతున్న శ్రీకాళహస్తి పట్టణం
## తగ్గని దగ్గులు: ఆస్పత్రుల్లో రోగులు ఫుల్

శ్రీకాళహస్తి, ప్రభాతవార్త

పుణ్యక్షేత్రంలో జనం ఓ వైపు జ్వరాలతో తల్లడిల్లుతుంటే మరో వైపు దగ్గు భయభ్రాంతుల్ని చేస్తుంది. గతంలో దగ్గు రెండు మూడు రోజుల్లో తగ్గేది.కానీ ప్రస్తుతం ఒక సారి జ్వరంతో పాటు దగ్గు వస్తే కనీసం పది రోజులైనా తగ్గటం లేదని వాపోతున్నారు. పేరుకు పుణ్యక్షేత్రం. ఇక్కడ అన్ని సమస్యలే. ముక్కుపిండి పన్నులు వసూలు చేసుకునే మున్సిపాలిటిలో గతంలో కోట్లకు కోట్లు నిధులు మంజూరు అయినా అభివృద్ధి ప్రణాళికా బద్ధంగా జరగలేదు. అడపాదడపా కురుస్తున్న వర్షాలు సామాన్యుని భయభ్రాంతుల్ని చేస్తుంది. ఓ వైపు టైఫాయిడ్ జ్వరాలు, మరో వైపు జలుబు,దగ్గులతో జనం తల్లడిల్లుతున్నారు.ముఖ్యంగా లే అవుట్ కాలనీల్లో పారిశుద్ధ్యం ప్రశ్నార్థకంగా మారింది.పారిశుద్ధ్య లోపంతో దోమలు విజృంభిస్తున్నాయి. ఓ వైపు ప్రజలు రోగాలతో తల్లడిల్లుతుంటే ఆసుపత్రి వీధిలో పందులు గుంపులు గుంపులుగా కాపురం ఉంటూన్నా మున్సిపాలిటి జోగుతుంది.ప్రకటనలు ఘనం ఆచరణ శూన్యంగా మారింది. దాంతో పసిబిడ్డలు,యువత, వద్దులు రోగాల బారిన పడుతున్నారు.అయితే అధికారులు ఇటు వైపు కన్నెత్తి చూడటం లేదు.దాంతో పట్టణంలో ఏ క్లీనిక్ చూసినా చంటిబిడ్డలతో కిట కిట లాడుతుంది.శ్రీకాళహస్తిలో మొదటి లే అవుట్ కాలనీ శ్రీరామ్‌నగర్ కాలనీ. ప్రస్తుత కమర్షియల్ ఎస్‌డికె నగర్ కాలనీ అభివృద్ధికి ఆది నుంచి నిధుల కొరత శాపంగా మారింది. ఇది లే అవుట్ కాలనీ కావటంతో వచ్చిన నిధుల్ని కేటాయించటానికి నిబంధనలు అడ్డు వచ్చాయి. ఇక జనరల్ ఫండ్ నుంచి కేటాయించాలంటే తగినన్ని నిధుల్లేదు. వచ్చిన నిధులు కౌన్సిలర్ తీర్మానం మేరకు వెచ్చించాల్సి వస్తుంది.

### కాలువలు ఆక్రమణలు

శ్రీరామనగర్ కాలనీ నాయుడుపేట-పూతలపట్టు జాతీయ రహదారి పక్కనే ఉంది.ఈ కాలనీలో అందరూ విఐపిలే.కానీ సరైన కాలువల్లేదు. ఇంకా పలు లేన్‌లకు సరైన రోడ్లు లేదు.ఈ ప్రాంతంలోని హెచ్‌పి గ్యాస్‌గోదాము వద్ద కాలువ అక్రమ ఆక్రమణకు గురైంది. పరిసరాల్లోని మురుగునీరు ఇక్కడకు చేరటంతో ఇదో తటాకంలా మారింది. దాంతో ఇదో దోమల ఉత్పత్తి కేంద్రంగా మారి కాలనీ వాసులకు నిద్ర లేకుండా చేస్తుంది.ఈ ప్రాంతాల్లో దోమలు పగలు రాత్రి తేడా లేకుండా విజృంభించి రోగాల్ని ఆపాదిస్తున్నాయి. గతంలో ఎన్నడూ లేని విధంగా టైఫాయిడ్ జ్వరాలు విపరీతంగా ఉన్నాయి. దీనికి తోడు డెంగ్యూ జ్వరాలు సోకుతున్నాయి. ఈ సమస్యలకు సంబంధించి పలుమార్లు అధికారుల దృష్టికి తెస్తున్నా పట్టించుకునే దిక్కులేదు. గతంలో సీజనల్ వ్యాధులకు సంబంధించి జిల్లావ్యాప్తంగా అప్రమత్తమయ్యేవారు. కానీ నేడు ఈ ఊసే లేదు.ఎంత కాలం ఈ దోమల బాధతో తల్లడిల్లాలని కాలనీ వాసులు వాపోతున్నారు. మాస్టర్ ప్లాన్, అమృతపథకాలని చివరకు కాలువకు సంబంధించి ఎవరూ పట్టించుకోలేదని వాపోతున్నారు. లేఅవుట్ కాలనీల పరిస్థితి అంతా అలాగే మారింది. పడమర శ్రీరామ్‌గర్ కాలనీ, తూర్పున దక్షిణ కైలాస్ నగర్‌లు మురికి కూపాలుగా మారింది.మున్సిపాలిటి మాత్రం పట్టణం నడిబొడ్డులో తప్ప పరిసర ప్రాంతాల్లో వాడల గురించి పట్టించుకోవటం లేదనే అసంతృప్తి చోటు చేసుకుంది.



పట్టణంలో పారిశుద్ధ్యం అధ్వాన్నంగా ఉన్న దృశ్యం

## సెప్టెంబర్‌లో శ్రీవారి హుండీ ఆదాయం
# రూ.122.19కోట్లు



ప్రభాతవార్తప్రతినిధి-తిరుమల:

ఏడుకొండల వెంకన్న నెలవారీ హుండీ ఆదాయం మరోసారి వందకోట్లుపైగానే చేకూరింది. గడచిన సెప్టెంబర్ నెలకు సంబంధించి స్వామివారి హుండీ ద్వారా 122.19కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. స్వామివారికి కానుకలు రూపంలో హుండీ ఆదాయం అంతకంతకూ రికార్డు సృష్టిస్తోంది. గతనెలలో 21.12 లక్షలమంది భక్తులు దర్శనం చేసుకున్నారు. గత ఆరు నెలలుగా టిటిడి చరిత్రలో నెలనెలకో ప్రత్యేకత సంతరించుకుంటోంది. మేనెలలో 130.29కోట్లు రూపాయలు, జూన్‌నెలలో 123.76కోట్లు, జులైలో 139.46కోట్లు రూపాయలు ఆదాయం లభించింది. ఆగస్టుమాసంలో వెంకన్న హుండీ ద్వారా 140.34కోట్ల రూపాయలు ఆదాయం లభించింది. గతనెలలో జరిగిన సాలకట్ల బ్రహ్మోత్సవాల తొమ్మిదిరోజుల హుండీ ఆదాయం 22.38కోట్లు రూపాయలు లభించింది. గతనెలలో 18వతేదీ 5.71కోట్లు రూపాయలు, 12న 5.14కోట్లు, 22న 5.37కోట్లు, 26వతేదీ 5.57కోట్లు రూపాయలు హుండీద్వారా ఆదాయం రాగా 14రోజుల్లో సరాసరి 4కోట్లరూపాయలు పైమాటగానే ఆదాయం చేకూరింది.

# ఆగిన క్వారీలపై అధికారులతో సమీక్ష

## భవనాల బిల్లులు అప్‌లోడ్ అయ్యేలా చర్యలు
## పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శితో కలెక్టర్ హరినారాయణన్

చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

భూగర్భ గనుల శాఖలో ఆగిపోయిన క్వారీలపై అధికారులతో సమీక్షించి ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకొంటామని కలెక్టర్ హరినారాయణన్ పేర్కొన్నారు. పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది గురువారం కలెక్టర్లతో వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుండి హాజరైన కలెక్టర్ హరినారాయణన్ పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేదితో మాట్లాడుతూ భవన నిర్మాణాలకు సంబంధించి బిల్లులు అప్‌లోడ్ చేయడంలో సాంకేతిక సమస్యలు తలెత్తుతున్నాయని దీనిని పరిష్కరించాలని కోరారు. జిల్లాలో ప్రభుత్వ భవనాల నిర్మాణాలు వేగవంతంగా జరుగుతున్నాయని, మూడు రకాల బిల్లులకు సంబంధించి ఎలాంటి సమస్య ఉత్పన్నం కావడం లేదన్నారు. అయితే డిజిటల్ లైబ్రరీలు, బల్క్ మిల్క్ సెంటర్ల నిర్మాణాలకు సంబంధించి బిల్లుల అప్‌లోడ్‌లో సాంకేతిక సమస్యలు నెలకొంటున్నాయన్నారు. పంచాయతీరాజ్ ముఖ్య కార్యదర్శి గోపాలకృష్ణ ద్వివేది మాట్లాడుతూ బిల్లుల అప్‌లోడ్ విషయంపై నెలకొన్న సాంకేతిక సమస్యలను త్వరలలో పరిష్కరించడానికి చర్యలు తీసుకొంటామన్నారు. అలాగే దీర్ఘకాలికంగా ఎలాంటి కార్యక్రమాలు నిర్వహించకుండా నిలిపివేసిన క్వారీలను గుర్తించి ప్రభుత్వ ఆదేశాల మేరకు చర్యలు తీసుకోవాలన్నారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ నిబంధనల మేరకు ప్రభుత్వ అధికారులతో సమావేశం నిర్వహించి జిల్లాలో ఎలాంటి కార్యక్రమాలు లేని క్వారీలను గుర్తించి చర్యలు తీసుకొంటామని పేర్కొన్నారు.

## పేద ప్రజలను
# ఆదుకోవడమే ప్రభుత్వ లక్ష్యం

### రాష్ట్ర పర్యాటక శాఖా మంత్రి ఆర్‌కె రోజా



నింద్ర,అక్టోబరు 13 ప్రభాతవార్త :

పేద ప్రజలను ఆదుకోవడమే వైకాపా ప్రభుత్వ లక్ష్యం రాష్ట్ర పర్యాటకశాఖా మంత్రివర్యులు ఆర్‌కె రోజా తెలిపారు.గురువారం మండలంలోని చవరంబాకం గ్రామపంచాయితీలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో రాష్ట్ర మంత్రి ఆర్‌కె రోజా పర్యాటించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో వైయస్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వం ఏర్పడి మూడు సంవత్సరాలలో వైకాపా ప్రభుత్వం ఇచ్చిన వాగ్దానాలలో 98శాతం అమలు చేసిన ఘనత వైయస్ జగన్‌మోహన్‌రెడ్డికి దక్కుతుందని తెలిపారు. ఎక్కడ అవినీతి తావులేకుండా పేద ప్రజలకు చేరవలసిన పథకాలు నేరుగా డిబిటి పద్ధతిలో అందజేసిన ఘనత వైయస్‌ఆర్ కాంగ్రెసు పార్టీ ప్రభుత్వానికే దక్కుతుందని తెలిపారు.రాష్ట్రంలో అన్ని ప్రాంతాలు అబివృద్ధి చెందాలని వైయస్ జగన్‌మోహన్‌రెడ్డి మూడు రాజధానులు తీసుకొని వస్తా వుంటే ప్రతిపక్ష నాయకుడు నారా చంద్రబాబునాయుడు 29 గ్రామాలే రాజధాని అని రియల్ ఎస్టేట్ వ్యాపారస్థులకు మద్దతు తెలుపుతున్నారని విమర్శించారు. ఈ కార్యక్రమంలో యంపిపి దీపాజలంధర్‌రాజు, మండల వైకాపా కన్వీనర్ వేణురాజు,యంపిడిఓ వేణు,తహశీల్దారు అమరేంద్రబాబు,హౌసింగ్ ఎఇ శ్రీధర్‌రాజు, పంచాయితీరాజ్ ఎఇ వీరభద్రం,వైకాపా రాష్ట్ర యువజన కార్యదర్శి శ్యామ్‌లాల్,కో ఆప్షన్ మెంబరు అనిల్‌కుమార్, యంపిటిసి విజేష్,సింగల్‌విండో చేర్మన్ మునిక్రిష్ణారెడ్డి, ఆర్బికె ఛైర్మన్ వీరయ్యనాయుడు, నాయకులు మహేష్,బాబురెడ్డి, నామాదేవరెడ్డి, సుధాకర్,సత్యరాజ్, దామోదరం, సత్యం తదితరులు పాల్గొన్నారు.

# పర్మినెంట్ చేయాల్సింది 162 మందిని కాదు..362 మందిని!

## కందారపు మురళి



తిరుపతి ప్రెస్‌క్లబ్,అక్టోబర్ 13 ప్రభాతవార్త:

గత 30 ఏళ్లకు పైగా టిటిడిని నమ్ముకుని చాలీచాలని వేతనాలతో అర్ధాకలితో పనిచేస్తున్న 362 మంది అటవీ కార్మికులలో 162 మందిని పర్మినెంట్ చేసి, 200 మందిని గాలికొదిలేశారు. చేస్తే 362 మందినీ పర్మినెంట్ చేయాలి కానీ,రాజకీయ ఒత్తిళ్లకు తలొగ్గి కేవలం తమకు అనుకూలంగా ఉన్న 162 మందిని పర్మినెంట్ చేయడమేంటని సిఐటియు జిల్లా ప్రధాన కార్యదర్శి కందారపు మురళి టిటిడి యాజమాన్యాన్ని ప్రశ్నించారు. గురువారం స్థానిక ప్రెస్‌క్లబ్‌లో ఆయన మాట్లాడుతూ గత 700 రోజులుగా అటవీ కార్మికులను రెగ్యులరైజ్ చేయాలని కోరుతూ రిలే నిరాహార దీక్షలు చేస్తున్నా,కనీసం టిటిడి ఈఓ,ఛైర్మన్, అటవీ అధికారులు ఏమాత్రం కనికరం చూపకపోవడం దుర్మార్గమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం వాస్తవాలు పరిశీలించకుండా,కోర్టు ఉత్తర్వులను, గత ఈఓ సూచనలను ఏమాత్రం పరిగణలోకి తీసుకోకుండా ఏకపక్షంగా 663 జీఓను విడుదల చేయడం బాధాకరమన్నారు. గత 30 ఏళ్లకు పైగా కష్టపడి పనిచేస్తున్న కార్మికులకు టైం స్కేల్ ఇవ్వరు,హెచ్‌ఆర్‌ఏ ఇవ్వరు,విడిఎ ఇవ్వకుండా,అలాగే బోర్డు తీర్మానం, ముఖ్యమంత్రి హామీ ఏమీ పట్టించుకోకుండా ఈ 200 మంది కార్మికులను కార్పొరేషన్‌లో కలపడం దారుణమన్నారు. స్థానిక ఎమ్మెల్యేలైన చెవిరెడ్డి భాస్కర్‌రెడ్డి, కరుణాకర్‌రెడ్డిలు బోర్డు సభ్యులుగా ఉండి కూడా కార్మికులకు న్యాయం చేయకపోవడం శోచనీయమన్నారు. జీఓ నెంబర్ 663ను సవరించి 362 మందికీ న్యాయం చేయాలని,లేని పక్షంలో న్యాయ పోరాటం చేస్తామని టిటిడి అలాగే ప్రభుత్వాన్ని హెచ్చరించారు. సమావేశంలో టిటిడి అటవీ కార్మికుల యూనియన్ అధ్యక్షుడు సురేష్,నాయకులు మల్లికార్జున్,వాసు, వెంకట్‌రెడ్డి,పురుషోత్తం,యానాదయ్య, తదితరులు పాల్గొన్నారు.

## డెంగ్యూ కట్టడికి పక్కా చర్యలు

### - జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీనివాసులు



గుడిపాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

క్షేత్ర స్థాయిలో డెంగ్యూ జ్వరాలు కట్టడి చేయడానికి వైద్య సిబ్బంది పక్కాగా చర్యలు చేపట్టాలని జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీనివాసులు పేర్కొన్నారు. గుడిపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రంను గురువారం జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీనివాసులు అకస్మికంగా తనిఖీ చేశారు. ఆయన మాట్లాడుతూ డెంగ్యూ జ్వరాలు వ్యాప్తి చెందకుండా ప్రజలు తమ వంతు సహకారం వైద్య సిబ్బందికి అందించాలన్నారు. ఇంటి పరిసరాల్లో నీటి నిల్వలు లేకుండా ప్రజలు చర్యలు తీసుకోవాలన్నారు. డెంగ్యూ జ్వరం పగటి పూట మంచి నీటిలో వుంటే దోమ వల్ల వస్తుందన్నారు. ప్రజలు ప్రతి శుక్రవారం ఇళ్ళల్లో నిల్వ వున్న నీటి నిల్వలను శుభ్రం చేసి డ్రైడే పాటించాలని ఆయన పిలుపునిచ్చారు. అనంతరం బసవపల్లి గ్రామంలో డెంగ్యూ పాజిటివ్ కేసునమోదు కావడంతో ఆ గ్రామంను జిల్లా మలేరియా అధికారి డాక్టర్ శ్రీనివాసులు సందర్శించారు. అడిషనల్ మలేరియా ఆఫీసర్ రామచంద్ర, మెడికల్ ఆఫీసర్ డాక్టర్ సుకన్య, ఎపిఎంఓ తిరుజ్ఞానం, పంచాయతీ సెక్రటరీ పురుషోత్తంరెడ్డి, వైద్య సిబ్బంది, ఎఎన్‌ఎంలు, ఆశా వర్కర్లు పాల్గొన్నారు.

## ఉష్ణోగ్రతలు
13/10/2022



- తిరుపతి 32 డిగ్రీలు
- చిత్తూరు 34 డిగ్రీలు
- మదనపల్లి 28 డిగ్రీలు
- శ్రీకాళహస్తి 34 డిగ్రీలు
- వెంకటగిరి 34 డిగ్రీలు
- గూడూరు 34 డిగ్రీలు

## బంగారం ధరలు
13/10/2022



22 క్యారెట్స్ 1గ్రాము రూ. 4,740

24క్యారెట్స్ 1గ్రాము రూ.5,171

## కోడిగ్రుడ్ల ధరలు
13/10/2022



కోడిగ్రుడ్డు :రూ.6.00

1 డజను: రూ.72.00

## మాదక ద్రవ్యాల అనర్థాలపై
# విద్యార్థులకు పోలీసులు అవగాహన



మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కల్పిస్తున్న పోలీసు అధికారులు

చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

చిత్తూరు జిల్లాలో పోలీసులు గురువారం మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. ఎస్పీ రిశాంత్‌రెడ్డి ఆదేశాల మేరకు జిల్లా పోలీసు యంత్రాంగం జిల్లా వ్యాప్తంగా కళాశాలలు, పాఠశాలల్లో పోలీసులు సే యస్ టు లైఫ్... నో టు డ్రగ్స్ అనే నినాదంతో విద్యార్థులకు అవగాహన కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమాల్లో పోలీసు అధికారులు విద్యార్థులతో మాట్లాడుతూ మాదక ద్రవ్యాల వినియోగించడం వల్ల జ్ఞాపకశక్తి నశించి, శారీరక రుగ్మతలు కలిగి చిన్న వయస్సులోనే అనేక రకాల వ్యాధులకు గురవుతారని పేర్కొన్నారు. విద్యార్థిని, విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా వుండాలని పిలుపునిచ్చారు. ఎవరైనా మాదక ద్రవ్యాలకు అలవాటు పడిన వారు వుంటే వారిని రీహాబిటేషన్ సెంటర్లకు తరలించడానికి సహాయ సహకారం అందించాలన్నారు. జిల్లాలో 2021 జనాభా లెక్కల ప్రకారం 10 లక్షల మంది యువత వున్నారని, ఇందులో 50 వేల మంది యువత ప్రభుత్వ, ప్రైవేటు కళాశాలల్లో విద్యార్థులు డిగ్రీ, పాలిటెక్నిక్, ఇంజనీరింగ్ కళాశాలల్లో చదువుకొంటున్నారన్నారు. మద్యం, మాదకద్రవ్యాలకు వీరిలో కొంత మంది బానిసలుగా మారుతున్నారని, పాశ్చాత్య సంస్కృతి పెరగడంతో వీరిపై మాదకద్రవ్యాల ప్రభావం పడుతుందన్నారు. 8వ తరగతి నుండి విద్యార్థులకు లైఫ్ స్కిల్స్ ఇంప్రూవ్‌మెంట్స్, జనరల్ బిహేవియర్ వంటి వాటిపై కౌన్సెలింగ్ నిర్వహించాలన్నారు. కళాశాల, పాఠశాలల పరిసరాల్లో మాదకద్రవ్యాల విక్రయాలు జరుగుతున్నాయని విద్యార్థులకు తెలిస్తే డయల్ 100 లేదా మాదక ద్రవ్యాల ప్రత్యేక కంప్లైంట్ సెంటర్ 14500 లేదా పోలీస్ వాట్సాప్ నెంబర్ 9440900005 నెంబర్‌కు సమాచారం అందించాలని కోరారు.

# అర్హులందరికి సంక్షేమ పథకాలు ప్రభుత్వ ధ్యేయం

-పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు

ఐరాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త: అర్హులైన పేదలందరికి రాజకీయాలకు అతీతంగా వైకాపా ప్రభుత్వం సంక్షేమ పథకాలను అమలు చేస్తున్నట్లు పూతలపట్టు ఎమ్మెల్యే ఎంఎస్.బాబు అన్నారు. గురువారం మండలంలోని ముదిగోళం గ్రామ సచివాలయ పరిధిలోని ఈతమాకులపల్లె, ముదిగోళం, ముదిగోళం ఎస్సీ వాడ, గాజులపల్లె, గాజులపల్లె ఎస్సీ వాడ, కొత్తూరు, పందికొట్టూరు తదితర గ్రామాలలో అధికారులు, ప్రజా ప్రతినిధులతో కలసి గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంను



నిర్వహించారు. ఈసందర్భంగా ఎమ్మెల్యే ఆయా గ్రామాలలో ఇంటింటికి వెళ్ళి ప్రజలు ఎదుర్కొంటున్న సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ప్రజల నుండి వచ్చిన సమస్యలను అక్కడిక్కడే పరిష్కరించే విధంగా అధికారులను ఎమ్మెల్యే బాబు ఆదేశించారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నిర్మలాదేవి, మండల వైకాపా కన్వీనర్ పట్నం బుజ్జిరెడ్డి, వైస్ ఎంపీపీ రోజా, సర్పంచ్ భారతి, నాయకులు ముదిగోళం సురేంద్రరెడ్డి, ప్రభాకర్‌రెడ్డిలతో పాటు పలువురు ప్రజాప్రతినిధులు, వివిధ ప్రభుత్వ శాఖల అధికారులు పాల్గొన్నారు.

## లయన్స్‌క్లబ్‌చే ఉచిత కంటి వైద్య శిబిరం

కుప్పంరూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త



ప్రపంచ కంటి చూపు దినోత్సవం సందర్భంగా లయన్స్ క్లబ్, పిఇఎస్ ఆస్పత్రి అధ్వర్యంలో నడిమూరు మోడల్ స్కూల్ విద్యార్థులకు ఉచిత కంటి వైద్య శిబిరం నిర్వహించారు. ఈసందర్భంగా విద్యార్థులకు కంటి పరీక్షలు నిర్వహించి అవసరంఉన్నవారికికంటిఅద్దాలుపంపిణీచేశారు. కార్యక్రమం లో లయన్స్ క్లబ్ అధ్యక్షుడు డా॥ మహేష్, కార్యదర్శి సోమశేఖర్, కోశాధికారి సెంథిల్‌కుమార్, ఉపాధ్యక్షుడు సత్యేంద్రశేఖర్, అడ్మినిస్ట్రేటర్ సెల్వం, డైరెక్టర్లు దశరథ్, లెనిన్, మతీన్, ప్రిన్సిపాల్ హరిణి, వైస్ ప్రిన్సిపాల్ హరిబాబు, వైద్యులు డా॥ మానసరెడ్డి, రాహుల్, పిఆర్ఎ అంజి తదితరులు పాల్గొన్నారు.

## రెవెన్యూ అధికారులచే దారి సమస్య పరిష్కారం

కుప్పంరూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని బోదగుట్టపల్లి గ్రామంలో ఏళ్ల తరబడి నెలకొన్న ఆలయ దారి సమస్యను రెవెన్యూ అధికారులు పరిష్కరించారు. తహశీల్దార్ సురేష్‌బాబు ఆదేశాలతో గురువారం ఆర్ఐ రెడ్డెప్పరెడ్డి శ్రీ వెంకటేశ్వరస్వామి ఆలయంకు వెళ్లే దారిని సర్వే చేయించి భూరికార్డులు పరిశీలించారు. అనంతరం దారి ఏర్పాటుకు హద్దు రాళ్లతో చెక్కుబందీ చేశారు. వారంలోపే అధికారులు స్పందించి సమస్య పరిష్కరించడం పట్ల అధికారులకు ఎంఆర్‌పిఎస్, ఎంఎస్‌పి నేతలు రాజ్‌కుమార్, ప్రకాష్, మురుగేష్‌లు కృతజ్ఞతలు తెలిపారు. కార్యక్రమంలో గ్రామస్తులు పాల్గొన్నారు.

## శ్యామరాజపురం అటవీ ప్రాంతంలో ఇసుక అక్రమ రవాణా

శాంతిపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని శ్యామరాజపురం సమీపంలో ఉన్న అటవీ ప్రాంతం నుంచి నిత్యం ఇసుక అక్రమ రవాణా జరుగుతున్నా అటవీ అధికారులు పట్టించుకోవడం లేదని ప్రజలు విమర్శిస్తున్నారు. అటవీ ప్రాంతంలో ఏకంగా రోడ్లు వేశారని పేర్కొంటున్నారు. ఇసుక దందాలను అధికార పార్టీ నేతలు చేస్తున్నారా లేక ప్రతిపక్ష నేతలు చేస్తున్నారా అనేది అధికారులకే తెలియాల్సి ఉంది. ఇసుక అక్రమ విషయంలో అధికారులు ఎందుకు నిమ్మకు నీరెత్తినట్లు వ్యవహరిస్తున్నారని వీరికి ఏదైనా మామూళ్ల అందుతున్నాయా అనే అనుమానాలు వ్యక్తం చేస్తున్నారు. అటవీ ప్రాంతంలో ఇసుక డంపింగ్ చేసి అక్రమంగా తరలిస్తున్నారని తెలిసింది. ఈ విషయంగా ఎఫ్ఆర్వో మదన్‌మోహన్‌రెడ్డిని ప్రభాతవార్త ఫోన్‌లో వివరణ

## వార్డు సచివాలయాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలి

- జడ్పీచైర్మన్ శ్రీనివాసులు

కుప్పం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



కుప్పం మున్సిపాలిటీ పరిధిలో వార్డు సచివాలయాల నిర్మాణం త్వరగా పూర్తి చేయాలని జడ్పీచైర్మన్ శ్రీనివాసులు (వాసు) ఆదేశించారు. గురువారం సచివాలయాల నిర్మాణంపై మున్సిపల్ ఛైర్మన్ డా॥సుధీర్‌తోకలసిమండలకార్యాలయంలోసమీక్షించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ వార్డు సచివాలయాల నిర్మాణాలకు సంబంధించి పనులు త్వరగా జరిగేలా చూడాలని కమీషనర్ రవిరెడ్డిని ఆదేశించారు. అలాగే ఈ పనులకు సంబంధించి బిల్లులను ఎంపిడిఓ లాగిన్ ద్వారా చేసుకోవచ్చన్నారు. సచివాలయాలను త్వరగా పూర్తి చేసి ప్రజలకు అందుబాటులో తేవాలన్నారు. అనంతరం స్థానిక తపాలరాజ వీధిలో ప్రమాదకరంగా మారిన రైల్వే కాంపౌండ్ గోడను పరిశీలించారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగయ్య, గణపతి, కో ఆప్షన్ సభ్యుడు సర్దార్ బాషా, ఆంజనేయస్వామి గుడి ఛైర్మన్ కుమరేష్ తదితరులు పాల్గొన్నారు.

## షాదీమహల్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంకు చర్యలు

కుప్పం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



కుప్పం పట్టణంలోని కృష్ణగిరి రోడ్‌లో ఉన్న ముస్లిం మైనార్టీల షాదీమహల్ వద్ద షాపింగ్ కాంప్లెక్స్ నిర్మాణంకు చర్యలు తీసుకుంటున్నట్లు జడ్పీచైర్మన్ శ్రీనివాసులు, మున్సిపల్ ఛైర్మన్ డా॥ సుధీర్ పేర్కొన్నారు. గురువారం షాదీమహల్‌ను వారు పరిశీలించారు. గత కొన్నేళ్లుగా వినియోగంలో లేని షాదీమహల్‌ను త్వరలోనే అందుబాటులో తెచ్చేలా చర్యలు చేపట్టామని తెలిపారు. కార్యక్రమంలో కౌన్సిలర్లు రంగయ్య, గణపతి, కో ఆప్షన్ సభ్యుడు సర్దార్ బాషా, ఆంజనేయస్వామి గుడి ఛైర్మన్ కుమరేష్ తదితరులు పాల్గొన్నారు.

## మత్తుపదార్థాలకు యువత దూరంగా ఉండాలి

కుప్పం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



మత్తు పదార్థాలకు యువత దూరంగా ఉండాలని ఎస్సై రామలక్ష్మిరెడ్డి సూచించారు. గురువారం స్థానిక వికాస్ జూనియర్ కాలేజ్‌లో మత్తు పదార్థాలతో కలిగే అనర్థాలపై అవగాహన సదస్సు నిర్వహించారు. ఈసందర్భంగా ఎస్సై మాట్లాడుతూ విద్యార్థులు విద్యపై దృష్టి సారించి దుర్వ్యసనాలకు దూరంగా ఉండాలన్నారు. అలాగే కళాశాలల్లో ఈవ్ టీజింగ్ వంటి దుశ్చర్యలకు పాల్పడి జీవితాలు నాశనం చేసుకోవద్దని సూచించారు. కార్యక్రమంలో కళాశాల ఛైర్మన్ డా॥ మంజునాథ్, అధ్యాపకులు పాల్గొన్నారు.

# చిత్తూరు డివిజన్

చిత్తూరు, గంగాధరనెల్లూరు, పూతలపట్టు, పలమనేరు, కుప్పం

## నిత్యాన్నదాన పథకానికి రూ.లక్ష విరాళం

కాణిపాకం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:



కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారి దేవస్థానంలో అమలవుతున్న శాశ్వత నిత్యాన్నదాన పథకానికి ఓ భక్తుడు గురువారం లక్ష రూపాయలను విరాళంగా అందజేశారు. ఈమేరకు తిరుపతికి చెందిన రమేష్‌బాబు అనే భక్తుడు ఈమొత్తాన్ని విరాళంగా అందజేశారు. దాతలు విరాళ మొత్తాన్ని దాత కుటుంబసభ్యులతో కలసి టెంపుల్ ఇన్స్‌పెక్టర్ బాబుకు అందజేశారు. స్వామివారి దర్శనం కల్పించి తీర్థ, ప్రసాదాలను అందజేశారు. ఈకార్యక్రమంలో దాత కుటుంబసభ్యులు పాల్గొన్నారు.

## గణనాధుని దర్శించుకున్న ఎమ్మెల్యే శ్రీనివాసులు

కాణిపాకం, అక్టోతబర్ 13 ప్రభాతవార్త:



చిత్తూరు ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గురువారం కాణిపాకం శ్రీవరసిద్ది వినాయకస్వామివారిని దర్శించుకున్నారు. ఆలయ దర్శనార్థం వచ్చిన ఆయనకు ఆలయ ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, అర్చకులు ఆలయ మర్యాదలతో రాజగోపురం వద్ద ఘనంగా స్వాగతం పలికి దర్శన ఏర్పాట్లు చేశారు. ఎమ్మెల్యే వెంట ఆలయ సూపరెండెంట్ కోదండపాణి, టెంపుల్ ఇన్స్‌పెక్టం రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## భారత్ జోడో యాత్రను విజయవంతం చేయండి

కాణిపాకం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్‌గాంధీ చేపట్టిన భారత్ జోడో యాత్రలో కాంగ్రెస్ శ్రేణులు పెద్దఎత్తున పాల్గొని యాత్రను విజయవంతం చేయాలని ఏపీసీసీ మహిళా కాంగ్రెస్ ప్రధాన కార్యదర్శి కాణిపాకం ధనలక్ష్మీ, పూతలపట్టు నియోజవర్గం పీసీసీ డెలిగేట్ సభ్యుడు ఏపీ పరదేశి అలియాస్ వినాయక్‌లు తెలిపారు. ఈనెల 18 నుండి 21 వరకు నాలుగు రోజుల పాటు ఆంధ్రప్రదేశ్‌లోని కర్నూలు జిల్లాలో రాహుల్ గాంధీ భారత్ జోడో యాత్ర నిర్వహించనున్నట్లు తెలిపారు. ఈమేరకు గురువారం పలువురు కాంగ్రెస్ పార్టీ నాయకులను కలసి విజ్ఞప్తి చేశారు.

## నామినీలను విఆర్‌ఏలుగా ప్రభుత్వం గుర్తించాలి

పలమనేరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త:



రెవెన్యూ వ్యవస్థలో పని చేస్తున్న నామినీలను విఆర్‌ఏలుగా ప్రభుత్వం గుర్తించాలని సిఐటియూ జిల్లా ప్రధాన కార్యదర్శి చైతన్య డిమాండ్ చేశారు.స్థానిక ఎన్జీఓ హోమ్‌లో జరిగిన సమావేశంలో ఆయన మాట్లాడుతూ రాష్ట్ర వ్యాప్తంగా రెవెన్యూ వ్యవస్థలో 20వేల మందికి పైగా విఆర్‌ఏలు పనిచేస్తున్నారని వారి న్యాయమైన కోరికలను రాష్ట్ర ప్రభుత్వం అంగీకరించాలని కోరారు.నామినీలను విఆర్‌ఏలుగా నియమించాలని అర్హులకు ప్రమోషన్ ఇవ్వాలని తెలిపారు.వారి న్యాయమైన కోరికలను ప్రభుత్వం అంగీకరించక పోతే నిరవధిక సమ్మెకు సిద్ధం కావాలని విఆర్‌ఎలకు పిలుపునిచ్చారు.ఈ కార్యక్రమంలో విఆర్‌ఏ జిల్లా అధ్యక్షులు కోదాండ,అమరనాథ్,ప్రకాష్,పిచ్చయ్య తదితరులు పాల్గొన్నారు.

## రోడ్డు ప్రమాదంలో వ్యక్తి మృతి

పలమనేరు,అక్టోబర్ 13,ప్రభాతవార్త:

రోడ్డు ప్రమాదంలో ఓ వ్యక్తి మృతి చెందిన సంఘటన మండలంలో బుధవారం రాత్రి చోటు చేసుకుంది.పోలీసుల కథనం మేరకు బంగారుపాళ్యంకు చెందిన గౌరప్ప(40) పలమనేరుకు వస్తుండగా గాంధీ నగర్‌వద్దఓ లారీ ఢీ కొంది.ఈ ప్రమాదంలో గౌరప్ప అక్కడిక్కడే మృతి చెందగా మృతదేహాన్ని పోలీ సులు పలమనేరుప్రభుత్వఆసుపత్రికి తరలించి పంచనామా నిర్వహించి కేసు నమోదు చేసి ధర్యాప్తు చేస్తున్నారు.

## మత్తు పదార్థాల వాడకంతో బాల్యం నాశనం

సదుం, అక్టోబరు 13 ప్రభాతవార్త



మత్తుపదార్థాల వాడకం వల్ల బాల్యం నాశనం అవుతుందని తద్వారా అనేక నష్టాలు చవి చూడాల్సివస్తుందని ఎఎస్సై వందనాదేవి, హెడ్‌కానిస్టేబుల్ సత్యనారాయణలు అన్నారు. గురువారం సదుం ప్రభుత్వ జూనియర్ కళాశాలలో మత్తుపదార్థాలు, డ్రగ్స్‌వాడకంలకు వ్యతిరేకంగాసమావేశంనిర్వహించారు.వారు మాట్లాడుతూ చిన్నప్పటి నుంచి మంచి అలవాట్లు అలవరచుకోవడం వల్ల భవిష్యత్తులో ఉన్నత స్థాయికి వెళతారన్నారు. డ్రగ్స్, మత్తుపదార్థాల వల్ల ఎంతో మంది తమ జీవితాలను నాశనం చేసుకున్నారన్నారు. కార్యక్రమంలో వారితో పాటు హెడ్ కానిస్టేబుల్ చంద్రశేఖర్, పీసీ మురళీధర్, వార్డు పోలీసు యువరాణి, కళాశాల అధ్యాపకులు,సిబ్బంది పాల్గొన్నారు.

# చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ టిఎన్ఎస్ఎఫ్ నూతన కమిటీ విడుదల

చిత్తూరురూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త: తెలుగుదేశం పార్టీ చిత్తూరు పార్లమెంట్ అధ్యక్షులు పులివర్తినాని ఆదేశాల మేరకు తెలుగునాడు విద్యార్థి సమాఖ్య చిత్తూరు అసెంబ్లీ నియోజకవర్గ కమిటినీ ఎమ్మెల్సీ దొరబాబు గురువారం విడుదల చేసారు. చిత్తూరు నియోజకవర్గ అధ్యక్షుడిగా ప్రభుతేజ( చిత్తూరు), ఉపాధ్యక్షులుగా కిషోర్(గుడిపాల), వంశీకృష్ణ(చిత్తూరు), సర్దార్ షరీఫ్(చిత్తూరు) ప్రధాన కార్యదర్శిగా బాలాజీ (చిత్తూరు), అధికార ప్రతినిధిగా రోమన్‌సాయి( చిత్తూరు), రామక్రిష్ణ(చిత్తూరురూరల్), కార్యనిర్వాహక కార్యదర్శిగా సాయికుమార్( చిత్తూరు), జాన్



ఫ్రెడ్రిక్(గుడిపాల), చందు (చిత్తూరురూరల్), షమీర్(చిత్తూరు), యువరాజ(చిత్తూరు), కార్యదర్శులుగా విగ్నేష్(చిత్తూరు), సురేంద్ర (చిత్తూరురూరల్), తిరుమలేష్(చిత్తూరు), ఈశ్వర్ (చిత్తూరు), రాజ్‌కుమార్(చిత్తూరు), మీడియా కోఆర్డినేటర్‌గా గిరీష్‌చౌదరి (చిత్తూరు), చిత్తూరు నగరం అధ్యక్షుడిగా జగన్, గుడిపాల మండల అధ్యక్షుడిగా శ్యాంప్రసాద్; చిత్తూరు రూరల్ మండల అధ్యక్షుడిగా ప్రేమ్‌కుమార్‌లు నియమితులయ్యారు. ఈ కార్యక్రమంలో చిత్తూరు నగర తెలుగుదేశం పార్టీ అధ్యక్షురాలు కఠారి హేమలత, చిత్తూరు జిల్లా కార్యాలయ కార్యదర్శి మోహన్‌రాజ్, చిత్తూరురూరల్ మండల అధ్యక్షుడు శశికర్‌బాబు, నగర ప్రధాన కార్యదర్శి దుర్గాచౌదరీ, నియోజకవర్గ ఎస్సీసెల్ అధ్యక్షుడు రాజ్‌కుమార్, మండల ప్రధాన కార్యదర్శి రఘు, నాయకులు శేషాద్రినాయుడు, కంద, రమేష్‌లతో పాటు తెలుగుదేశం పార్టీ నాయకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# గూడూరు డివిజన్

సూళ్లూరుపేట,కోట,వెంకటగిరి ,బాలాయపల్లి దొరవారిసత్రం,

## ప్రజలకు మెరుగైన వైద్యసేవలు అందించండి

– తిరుపతి ఎంపీ గురుమూర్తి

సూళ్లూరుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త



సూళ్లూరుపేట ప్రభుత్వాసుపత్రిలో రోగులకు మెరుగైన వైద్యసేవలు అందించాలని తిరుపతి ఎంపీ ఎం.గురుమూర్తి, స్థానిక ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్యలు సూచించారు. గురువారం వీరు స్థానిక ప్రభుత్వాసుపత్రిని ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఆసుపత్రిలో ఓపీ విభాగం ఎలా ఉందని, ప్రజలు వస్తున్నారా, వైద్యం సక్రమం గా అందుతుందా అని సంబంధిత అధికారులను ప్రశ్నించారు. ఆసుపత్రిలో సౌకర్యాలను మెరుగు పరిచేందుకు తమవంతు సహకారం అందిస్తామని హామీ ఇచ్చారు. శ్రీనాగేశ్వరస్వామి దేవస్థానం ఛైర్మన్ చెన్నారెడ్డి సుబ్రహ్మణ్యంరెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## ఆధార్‌కార్డులు అప్‌డేట్ చేసుకోండి

కోట, అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని ప్రతి ఒక్కరూ ఆధార్‌కార్డులను అప్‌డేట్ చేసుకోవాలని ఎంపీడీవో మారెళ్ల భవాని కోరారు. గురువారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ ఆధార్‌కార్డు తీసుకొని పదేళ్లకు పైగాఅయ్యిందని,ఇప్పటివరకు ఒక్కసారి కూడా ఆధార్‌కార్డుల్లోని వివరాలు అప్‌డేట్ చేసుకోకపోతే ఆధార్‌కార్డులో ఫోటో అడ్రస్, తదితర వివరాలను అప్‌డేట్ చేసుకోవాలని సూచించారు. మరోవైపు బ్యాంకుఖాతాలనుఆధార్‌తో అనుసంధానం చేసుకోకపోతే లావాదేవీలు నిలిచిపోయే అవకాశం ఉందన్నారు. కోట మండలంలోని సిద్దవరం, కోట–1 సచివాలయాల్లో ఆధార్‌కార్డులను అప్‌డేట్ చేస్తారని పేర్కొన్నారు.

## ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను పరిష్కరించండి

సూళ్లూరుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త



రాష్ట్రంలో గత కొన్నేళ్లుగా పరిష్కరించకుండా ఉన్న ఆర్టీసీ ఉద్యోగుల సమస్యలను సానుభూతితో పరిశీలించి పరిష్కరించాలని ఆర్టీసీ ఉద్యోగుల జేఏసీ ఆధ్వర్యంలో తిరుపతి జిల్లా కలెక్టర్ వెంకటరమణారెడ్డిని కలిసి గురువారం వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా ఉద్యోగుల సంఘం నాయకులు మాట్లాడుతూ తిరుపతి జిల్లా పరిధిలోని 11 డిపోలలో ఉద్యోగుల నుంచి సంతకాలు సేకరించి ఈ వినతిపత్రాన్ని కలెక్టర్‌కు అందజేశామన్నారు. కలెక్టర్ ద్వారా ముఖ్యమంత్రికి తమ సమస్యలను తెలియజేసేందుకు రాష్ట్ర జేఏసీ ఇచ్చిన పిలుపు మేరకు చేపట్టినట్లు ఆర్టీసీ ఉద్యోగ సంఘం నాయకులు ఎం.శేఖర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో జేఏసీ కన్వీనర్లు డిఎస్ బాబు, గురునాథం, పి.సతీష్, డి.మధు, నాగరాజు, టి.మోహన్ తదితరులు పాల్గొన్నారు.

## మన్నేముత్తేరిలో క్లీన్ అండ్ గ్రీన్

సూళ్లూరుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త

సూళ్లూరుపేట మండల పరిధిలోని మన్నేముత్తేరి గ్రామంలో గురువారం క్లీన్ అండ్ గ్రీన్ కార్యక్రమాన్ని చేపట్టారు. ఎంపీపీ అల్లూరు అనిల్‌కుమార్‌రెడ్డి ఆదేశాల మేరకు మన్నేముత్తేరి గ్రామంలో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. వర్షాకాలం కావడంతో దోమలతో ప్రజలు పడుతున్న ఇబ్బందులను గుర్తించి ఈ చర్యలు చేపట్టినట్లు సర్పంచ్ యద్దల చిన్నిరాజా తెలిపారు. అలాగే డ్రైనేజిలో పూడిక తీయడం, పిచ్చిచెట్లు తొలగించడం వంటి కార్యక్రమాలు చేపట్టారు. ఈ కార్యక్రమంలో కార్యదర్శి ఇంద్రజ, మాజీ సర్పంచ్ ఎన్.అముద, ఎన్.చెంగయ్య, ఆదిశేషయ్య, డి.మహేష్, ఆవుల చెంగయ్య తదితరులు పాల్గొన్నారు.గ్రామీణప్రాంతాల్లోపారిశుధ్యంమెరుగుకు చర్యలు చేపడతామని ఎంపీడీవో ప్రమీల తెలిపారు.

## మంత్రి పెద్దిరెడ్డికి ఘనస్వాగతం

నాయుడుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త



రాష్ట్రమంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డికి నాయుడుపేటలో ఘన స్వాగతం లభించింది. మంత్రి సూళ్లూరుపేట వైపు కారులో వెళుతుండగా ఎమ్మెల్యే కిలివేటి సంజీవయ్య ఆయన్ను కలిశారు. ఎమ్మెల్యేతో పాటు మున్సిపల్ ఛైర్‌పర్సన్ కటకం దీపిక, వైస్ ఛైర్మన్ వెంకటకృష్ణారెడ్డి, నాయకులు కామిరెడ్డి రాజారెడ్డి, తంబిరెడ్డి సుబ్రహ్మణ్యం, కిషోర్‌యాదవ్, హరిరెడ్డి, కటకం జయరామయ్య, మల్లికార్జునరెడ్డి, కౌన్సిలర్లు దారా రవి, అశోక్, లాయర్ కుమార్, భావన్, వైసీపీ నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# పీఆర్ ఇంజనీర్లు నిరసన బాట

కోట, అక్టోబర్ 13 ప్రభాతవార్త

తమ పట్ల ప్రభుత్వం వ్యవహరిస్తున్న తీరును నిరసిస్తూ పంచాయతీరాజ్ ఇంజనీర్లు నిరసనబాట పట్టారు. ఈ నెల 24వ తేదీ నుంచి సహాయ నిరాకరణ చేపట్టాలని నిర్ణయించారు. ఆ మేరకు తిరుపతి జిల్లా పంచాయతీరాజ్ ఇంజనీర్ల సంఘం డిప్లమో ఇంజనీరింగ్ సంఘం నాయకులు తెలిపారు. గత ప్రభుత్వ హయాంలో 2018–19 ఆర్థిక సంవత్సరంలో అప్పటి సీఎం ఇచ్చిన హామీ మేరకే తాము పనులు చేస్తే ఇప్పటి ప్రభుత్వం విజిలెన్స్ విచారణ పేరిట తమను వేధిస్తోందని ఆ ఉద్యోగ సంఘం నాయకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. ఇటీవల కాలంలో రైతు భరోసా కేంద్రాలు, ఆరోగ్య కేంద్రాలు,గ్రంథాలయాలపనులకుసకాలంలో సిమెంటు సరఫరా కావడం లేదని, బిల్లులు చెల్లించకపోవడంతో కాంట్రాక్టర్లు ముందుకు రావడం లేదన్నారు. ఈ కారణాలతో భవన నిర్మాణ పనులు నిర్దిష్ట గడువులోగా పూర్తి కాకపోతే తామేమి చేయగలమని వారు ప్రశ్నిస్తున్నారు. పీఆర్ ఇంజినీర్లు ఈ నెల 15వ తేదీన నల్లబ్యాడ్జిలతో విధులకు హాజరవుతారని, 15 నుంచి 19వ తేదీ వరకు భోజన విరామ సమయంలో పీఆర్ ఎస్ఈ డివిజన్ కార్యాలయాల వద్ద నిరసన కార్యక్రమాలు చేపట్టేందుకు కార్యాచరణ రూపొందిస్తున్నారు.

20వ తేదీ రాష్ట్ర ఎస్ఈ కార్యాలయం ఎదుట ధర్నాకు సిద్ధమవుతున్నారు. ఈ నెల 24వ తేదీలోగా ప్రభుత్వం సమస్యలను పరిష్కరించకపోతే 24వ తేదీ నుంచి పూర్తిగా సహాయ నిరాకరణకు దిగుతామని పీఆర్ ఇంజనీర్లు తెలిపారు.

## నరేంద్ర అరెస్టు అప్రజాస్వామికం

కోట, అక్టోబర్ 13 ప్రభాతవార్త

తెలుగుదేశం పార్టీ రాష్ట్ర మీడియా కోఆర్డినేటర్ నరేంద్ర అరెస్టు అప్రజాస్వామికమని కోట పట్టణ టీడీపీ అధ్యక్షులు షేక్ షంషుద్దీన్ చెప్పారు. ఆయన గురువారం మాట్లాడుతూ కోర్టు ఎన్నిసార్లు చీవాట్లు పెట్టినా సీఐడీ పోలీసుల తీరు మారడం లేదన్నారు. ఇదే కేసులో జర్నలిస్టు అంకబాబు అరెస్టును కోర్టు తప్పుపట్టిన విషయాన్ని గుర్తు చేశారు.

## బూత్ స్థాయి నుంచి కమిటీలను ఏర్పాటు చేయాలి


వాకాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త



రాష్ట్ర తెలుగు దేశం పార్టీ ఆదేశాల మేరకు రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బూత్ స్థాయి నుంచి పటిష్టమైన కమిటీలనుఏర్పాటు చేయాల్సినఅవసరంఉందని గూడూరు మాజీ శాసనసభ్యులు పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రమైన వాకాడులో జరిగిన టిడిపి సమావేశంలో ఆయన మాట్లాడుతూ మండలంలోని ప్రతి 25 వేల ఓట్లను ఉన్న జనాభా పరిగణలోకి తీసుకుని ఒక క్లస్టర్‌గా ఏర్పాటు చేయాలని, పార్టీ ఆదేశాల మేరకుక్లస్టర్ఇన్చార్జిగానియమించాలనిస్థానిక నేతలకు ఆయన తెలిపారు. అదేవిధంగాపోలింగ్‌బూత్‌లోని 5వేలఓటర్లనుఒకయూనిట్‌గాచేసి యూనిటీ ఇన్చార్జిగా నియమించాలన్నారు. మండలంలోని సభ్యత్వాలు మందకొడిగా జరుగుతున్నాయని, అలా కాకుండా సభ్యత్వాలు కార్యక్రమం వేగవంతం చేయాలన్నారు. హెల్త్ యూనివర్సిటీకి ఎన్టీఆర్ పేరు ఉంచాలని ప్రజలు కోరుకుంటున్నారని తెలిపారు. రాష్ట్రంలో రాక్షసి పాలన సాగుతుందన్నారు. త్వరలో ఆ పాలనకు ప్రజలు చమరమగీతం పాడతారని ఎద్దేవా చేసారు. ఈ కార్యక్రమంలో బిల్లు చెంచురామయ్య, కోట శ్రీనివాసులు, తిరుమూరు శ్రీనివాసుల రెడ్డి, కుంచం దయాకర్, తీపలపూడి రమణయ్య, మామిడి గోవిందయ్య, సునీత, అన్నమేటి చంద్రయ్య, ప్రభాకర్ రెడ్డి, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## బిజేపి ఎమ్మెల్సీ అభ్యర్థి గెలుపునకు కృషి చేయాలి

వాకాడు, అక్టోబర్ 13, ప్రభాతవార్త



రానున్న ఎమ్మెల్సీ ఎన్నికల్లో బిజేపి పార్టీ నాయకులు పార్టీ అభ్యర్థికి గెలుపుకు కృషి చేయాలని డివిజన్ ఎమ్మెల్సీ ఎన్నికల ఇన్చార్జి పనబాక కోటేశ్వర రావు అన్నారు. గురువారం వాకాడు మండలంలోని ఇరిగేషన్ అతిథి గృహంలో డివిజన్ స్థాయిలో బిజేపి సమావేశం నిర్వహించారు. కోట, వాకాడు, చిట్టమూరు, గూడూరు చిల్లకూరు, గూడూరు ప్రాంతాల నుంచి బిజేపి పార్టీ నాయకులు పట్టబద్రుల ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టాలని ఆయన నాయకులకు సూచించారు. పార్టీ అధిష్టానం మేరకు పార్టీ ప్రకటించిన అభ్యర్థికి గెలుపునకు ప్రతి ఒక్కరు కృషి చేయాలని అన్నారు. ఆయా ప్రాంతాల నాయకులు పట్టబద్రులను కలిసి ఓటరుగా నమోదు చేసే ప్రక్రియ ప్రారంభించాలని కోరారు. బిజేపి జిల్లా ఉపాధ్యక్షులు గిరిధర్ రెడ్డి మాట్లాడుతూ బిజేపి పార్టీ అధిష్టానం మేరకు సమావేశం ఏర్పాటు చేసుకుని పలు అంశాలను చర్చించుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో వాకాడు బిజేపి పార్టీ అధ్యక్షులు వల్లి ప్రసాద్, చిట్టమూరు అధ్యక్షులు శరత్‌చంద్రారెడ్డి, చిల్లకూర అధ్యక్షులు సుబ్రమణ్యం, కోట అధ్యక్షులు సారంగం రమేష్ బాబు, నాయకులు టి. చంద్రారెడ్డి, కోటారెడ్డి, పామంచి కృష్ణయ్య, అంబరీష్, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## వెంకటాపురంలో కన్పించిన జంగుపిల్లి

శాంతిపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని వెంకటాపురం గ్రామంలో గురువారం జంగుపిల్లి హల్‌చల్ చేసింది. దీన్ని చూసిన గ్రామస్తులుపులిఅనుకునిపరుగులుతీశారు.విషయంనుఅటవీఅధికారులకుతెలపడంతోవారుస్పందించి గ్రామానికి చేరుకునిపరిశీలించారు.గ్రామసమీపంలోసంచరిస్తోంది జంగుపిల్లి అని ప్రజలు భయపడొద్దని సూచించారు.

## హంద్రీ- నీవా కాలువల పనులు ప్రారంభం

శాంతిపురం, అక్టోబర్ 13 ప్రభాతవార్త



మండలంలోని గుండిశెట్టిపల్లి వద్ద హంద్రీ -నీవా కాలువల నిర్మాణ పనులు మరలా ప్రారంభమయ్యాయి. గత మూడేళ్లుగా ఆగిపోయిన పనులను ఇటీవలే మొదలు పెట్టారు. పనులు పెండింగ్‌లో ఉన్న చోట జెసిబిలతో కాలువల నిర్మాణంకు పనులు చేపట్టారు.

## ప్రజలకు ప్రభుత్వం మరింత చేరువ

- ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు

చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం ప్రజలకు మరింత చేరువ కావడానికి క్షేత్ర స్థాయిలో గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమానికి శ్రీకారం చుట్టిందని ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు పేర్కొన్నారు. చిత్తూరు మున్సిపల్ కార్పొరేషన్ పరిధిలోని టెలిఫోన్ కాలనీలో గురువారం ఎమ్మెల్యే ఆరణి శ్రీనివాసులు గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా ప్రజల నుండి సమస్యలపై వచ్చిన వినతులను స్వీకరించిన ఆయన సత్వరం సమస్యలను పరిశీలించి పరిష్కరించాలని అధికారులను ఆదేశించారు. ఈ కార్యక్రమంలో స్థానిక కార్పొరేటర్ సయ్యద్, కో–అప్షన్ సభ్యుడు కోలా కిరణ్, కార్పొరేటర్ పూర్ణచంద్రరావు, ఆగ్రోస్ డైరెక్టర్ రమణ, వైకాపా నాయకులు రాజా, నారాయణ, వాసు, మస్తాన్, కుమార్, ప్రేమ్‌కుమార్, ప్రకాష్, ఖాదర్, సచివాలయ సిబ్బంది పాల్గొన్నారు.

## మాదకద్రవ్యాలకు విద్యార్థులు దూరం

గుడిపాల, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

విద్యార్థులు మాదక ద్రవ్యాలకు దూరంగా వుండి భవిష్యత్తు ను ఉజ్వలంగా మార్చుకోవాలని గుడిపాల ఎస్ఐ రాజశేఖర్ పేర్కొన్నారు. నరహరిపేట జడ్పీ ఉన్నత పాఠశాల ఆవరణ లో గురువారం గుడిపాల ఎస్ఐ విద్యార్థులకు మాదక ద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై అవగాహన సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో ఎస్ఐ రాజశేఖర్ మాట్లాడుతూ విద్యార్థులు మాదకద్రవ్యాలపై విద్యార్థి దశ నుండి అవగాహన కలిగి వుండాలన్నారు. విద్యార్థులు గంజాయి, గుట్కా, సారాయి వంటి పదర్థాలకు బానిస కాకుండా వుండాలన్నారు. ఈ సందర్భంగా ఎస్ఐ రాజశేఖర్ మత్తు పదర్థాల నిరోధక పోస్టర్‌ను ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో హెడ్మాస్టర్ సబర్మతి, ఉపాధ్యాయులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## ప్రథమ చికిత్సకే ఆర్ఎంపిలు పరిమితం

బంగారుపాళ్యం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

మండల పరిధిలోని ఆర్ఎంపిలు, పిఎంపిలు ప్రథమ చికిత్స మాత్రమే చేయాలని మండల వైద్యాధికారి డాక్టర్ లోహిత్ పేర్కొన్నారు. గురువారం తుంబకుప్పం ప్రాథమిక ఆరోగ్య కేంద్రంలో ఆర్ఎంపిలు, పిఎంపిలతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. క్షేత్ర స్థాయిలో తనిఖీలు నిర్వహిస్తామని చిన్నపిల్లలు, గర్భిణీలకు ఆర్ఎంపిలు, పిఎంపిలు ఎలాంటి వైద్యం చేయరాదని స్పష్టం చేశారు. అలాగే పెయిన్ కిల్లర్స్, ఆంటీ బయాటిక్ ఇంజెక్షన్లు రోగులకు ఇవ్వరాదని పేర్కొన్నారు. క్లినిక్‌ల బయట డాక్టర్ అనే పదం లేకుండా పేరు మాత్రమే వుంచుకోవాలని చెప్పారు. అబార్షన్లు చేయడం చట్ట రీత్యా నేరమని వివరించారు. ఈ కార్యక్రమంలో మహిళా వైద్యాధికారిణి డాక్టర్ శిరీష, సూపర్‌వైజర్ హరికృష్ణ, ఎంఎల్‌హెచ్‌పిలు దిలీప్, మానస, పునిత్, అనూష, రవళి తదితరులు పాల్గొన్నారు.

## మత్తు పదర్థాలకు బానిక కాకండి : సిఐ

బంగారుపాళ్యం, అక్టోబర్ 13 ప్రభాతవార్త:

విద్యార్థులు గంజాయి, డ్రగ్స్ వంటి మత్తు పదర్థాలకు బానిక కాకూడదని బంగారుపాళ్యం సర్కిల్ ఇన్స్‌పెక్టర్ నరసింహారెడ్డి సూచించారు. గురువారం స్థానిక ప్రభుత్వ జూనియర్ కళాశాల, విజ్ఞాన్ డిగ్రీ కళాశాల విద్యార్థులతో ఆయన ప్రత్యేక సమావేశం నిర్వహించారు. మత్తు పదార్థాల వాడకం వల్ల జరిగే అనర్థాలకు ఈ సందర్భంగా ఆయన విద్యార్థులకు వివరించారు. మత్తు పదర్థాలను సరఫరా చేస్తే చట్ట రీత్యా తగు చర్యలు తీసుకొంటామని ఆయన హెచ్చరించారు. అలాగే ఈవ్ టీజింగ్ వల్ల జరిగే అనర్థాలను ఆయన విద్యార్థులకు వివరించారు. ఈ కార్యక్రమంలో ప్రభుత్వ జూనియర్ కళాశాల ప్రిన్సిపల్ మురళీకృష్ణ, విజ్ఞాన్ డిగ్రీ కళాశాల కరెస్పాండెంట్ వెంకటాచలం, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

## మోటార్ సైకిల్ ఢీకొని వృద్ధుడు మృతి

చిల్లకూరు అక్టోబర్ 13 ప్రభాతవార్త

మండలంలోని పారిచర్ల వారిపాళెం గ్రామ సమీపంలో సెప్టెంబర్ 18న గుర్తుతెలియని వృద్ధుడు రోడ్డుపక్కన నడిచివెళుతుండగా వెనుకనుండి మోటారు సైకిల్ ఢీకొంది. సహాయంతో నెల్లూరు ప్రభుత్వ వైద్యశాలకు తరలించారు. చికిత్స పొందుతూ బుధవారం మృతి చెందాడు. ఈ మృతదేహం ఎవ్వరిది అన్న విషయమై తెలియాల్సి ఉందని చిల్లకూరు ఎస్ఐ గోపాల్ తెలిపారు.

## విద్యార్థుల్లో సృజనాత్మకత కోసమే ప్రాజెక్టు వర్క్స్



తిరుపతినగరం, అక్టోబర్ 13(ప్రభాతవార్త): తిరుపతి బైరాగిపట్టెడలోని శ్రీ చైతన్య పాఠశాలలో చదువుతున్న సివిల్స్ బ్యాచ్ విద్యార్థులకు ఇటీవల సెలవుల్లో ఇచ్చిన ప్రత్యేక ప్రాజెక్టు వర్క్స్‌ను సృజనాత్మకంగా రూపొందించారు. ఈ సందర్భంగా సివిల్స్ బ్యాచ్ ఇన్‌ఛార్జి ఆముక్త ఆధ్వర్యంలో విద్యార్థులు పి.దీపిక, ఎన్.మైత్రి, గగన, యశస్విని తయారు చేసిన మైక్రోమ్ స్టేట్ అనే ప్రాజెక్టు వర్క్స్‌ను చిత్తూరు జిల్లా జాయింట్ కలెక్టర్ బాలాజీ సమర్పించారు. కలెక్టర్ మాట్లాడుతూ ప్రాజెక్టు వర్క్స్ విద్యార్థుల్లో ఆలోచనాశక్తిని, సృజనాత్మకతను పెంపొందించడానికి దోహదపడుతుందని తెలిపారు. వివిధ రకాల ఉద్యోగాల్లో కూడా ఈలాంటి విద్యార్థులు తమ ప్రతిభతో ఉద్యోగాలు పొందుతారన్నారు. ఈ సందర్భంగా జాయింట్ కలెక్టర్ బాలాజీ సివిల్స్ బ్యాచ్ ఇన్‌ఛార్జి ఆముక్తను, విద్యార్థులను అభినందించారు.

## తిరుపతిలో శరవేగంగా జరుగుతున్న అభివృద్ధి పనులు

### ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి

తిరుపతి కార్పొరేషన్, అక్టోబర్ 13 ప్రభాతవార్త : తిరుపతి నగరంలో ప్రజాభివృద్ధి పనులు వేగవంతంగా జరుగుతున్నాయని తిరుపతి ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి అన్నారు. తిరుపతి మున్సిపల్ కార్పొరేషన్ ఆధ్వర్యంలో గురువారం పలు ప్రాంతాల్లో జరిగిన ప్రారంభోత్సవాల్లో ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి, మేయర్ శిరీష, కమిషనర్ అనుపమ అంజలి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే భూమన కరుణాకర రెడ్డి మాట్లాడుతూ తిరుపతి నగరం అభివృద్ధి పనుల్లో వేగంగా వెలుతున్నదని, గత పది రోజులు ముందు దేశంలోనే పరిశుభ్రత నగరంగా తిరుపతి నగరం రాష్ట్రపతి చేతుల మీదుగా అవార్డు అందుకున్నదన్నారు. ఒకవైపు పారిశుధ్య విషయంలో మరో వైపు అభివృద్ధి విషయంలో తిరుపతి పట్టణాన్ని ముఖ్యమంత్రి జగన్‌మోహన్ రెడ్డి ప్రతిష్టాత్మకంగా తీసుకుని అభివృద్ధి చేయాలని సంకల్పించడం జరిగిందన్నారు. మొట్టమొదటిసారిగా లోకల్ బాడీస్ వాటికవే ఫండ్స్‌ని జనరేట్ చేసుకునే పరిస్థితి ఉంటే, ముఖ్యమంత్రి 183 కోట్ల రూపాయిల అభివృద్ధికి ప్రకటించడం జరిగిందని, ఇప్పటికే 14 కోట్లు రిలీజ్ చేయడంతో బాటు మరో 23 కోట్లు శాంక్షన్ చేయడం జరిగిందన్నారు. అభివృద్ధిలో భాగంగా రెండు సచివాలయాలు, ఒక అర్బన్ ప్రైమరీ హెల్త్ సెంటర్‌ను, మరో సిసి డ్రైన్, సిసి రోడ్లను, అదే విధంగా రెండు లిఫ్ట్ సౌకర్యాలను కల్పించడంతో దాదాపు 2 కోట్ల 23 లక్షల రూపాయిలలో అభివృద్ధి పనులను ప్రారంభించడం జరిగిందన్నారు. ఎంఆర్ పల్లె ప్రాంతాల్లో 19వ డివిజన్‌లో 80 లక్షలతో అర్బన్ ప్రైమరి హెల్త్ సెంటర్, 20వ డివిజన్‌లో 58 లక్షలతో సిసి డ్రైన్, సిసి రోడ్లు, 22వ డివిజన్‌లో 40 లక్షలలో నూతన సచివాలయాన్ని, 25వ డివిజన్‌లో మెప్మా బజార్ బిల్డింగులో 23 లక్షలతో లిఫ్ట్ సౌకర్యాన్ని, 28వ డివిజన్‌లో సచివాలయాలకు వచ్చే ప్రజల కోసం 22 లక్షలతో నూతన లిఫ్ట్ సౌకర్యాన్ని కల్పిస్తూ ప్రారంభజంచడం జరిగింది. ఈ కార్యక్రమంలో స్టాండింగ్ కమిటీ సభ్యులు ఎస్‌కె బాబు, కార్పొరేటర్లు నరసింహాచారి, పొన్నాల చంద్ర, ఆరణి సంధ్య, రాజమ్మ, షైక్ సునీత, సులోచన, ఈశ్వరి, తిరుత్తణి శైలజా, హనుమంత నాయక్, రేవతి, ఆంజినేయలు, దూది కుమారి, శ్రీదేవి, కోబాకు ధనంజయరెడ్డి, మునిసిపల్ ఇంజనీర్ చంద్రశేఖర్, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ హరికృష్ణ, డీఈలు మహేష్, దేవిక, వైసిపి నాయకులు మాజీ జడ్పిటిసి వెంకటముని రెడ్డి, డిష్ చంద్ర, మబ్బు నాధముని రెడ్డి, దేవదానం, బ్రహ్మానందం, తిమ్మారెడ్డి, సునీత చక్రవర్తి తదితరులు పాల్గొన్నారు.



# తడ పల్లెల్లో మొదలైన వివాదాలు

తడ, అక్టోబర్ 13 ప్రభాతవార్త : అభివృద్ధి పనుల నేపథ్యంలో తడ మండలంలో వివాదాలు మొదలయ్యాయి. ఎప్పుడూ గరంగరంగా ఉండే తమిళనాడు సరిహద్దుల్లోని గ్రామాల్లో గొడవలు రేగడం, అవి ఎంతదూరం వెళతాయో అన్న భయాందోళనలు వ్యక్తమవుతున్నాయి. మండలంలోని పెద్ద పంచాయతీలలో ఒకటైన, ఇటీవల రాజకీయ కేంద్రంగా మారిన కారూరులో రోడ్డు నిర్మాణం కోసం ప్రహరీ గోడ కూల్చివేయడం వివాదాలకు తావిచ్చింది. ఆక్రమణలు చేశారంటూ ఒక పార్టీకి చెందిన నాయకుని ప్రహరీ గోడ కూల్చడంతో గ్రామంలో ఉద్రిక్తత ఏర్పడింది. అసలే అక్కడ గత పంచాయతీ ఎన్నికల నుంచి హోరాహోరీగా రెండు పార్టీల వారు ఆధిపత్యం కోసం పోరాడుతున్నారు. దీనికితోడు ఒక ప్రధాన పార్టీలోనూ ఇటీవల వర్గాలు ఏర్పడినట్లు సమాచారం. తడకు దగ్గరలో ఉన్న పూడి గ్రామ పంచాయతీలోనూ వివాదాలు మొదలయ్యాయి. అక్కడ విద్యుత్ శాఖ వారు చేస్తున్న పనులకు ఆటంకం కలిగించారని ఇరువర్గాల మధ్య వివాదం చోటుచేసుకుంది. చివరికి గురువారం సాయంత్రానికి ఈ సమస్య తాత్కాలికంగా పరిష్కారమైనట్లు తెలుస్తోంది. ఇక వేనాడు గ్రామ పంచాయతీలో వివాదాలు తారస్థాయిని చేరుకున్నాయి. ఇటీవల ఆ దీవిలోని అల్లాతాత గంధోత్సవంపై రాజకీయ నీడ పడటంతో ఈ ఉత్సవానికి ప్రాధాన్యత లేకుండా పోయింది. ఇరువర్గాల వారు ఆధిపత్య పోరాటం కోసం సిద్ధమైనప్పటికీ చివరికి దేవుడే గొప్పవాడిగా రెండు వర్గాలు ఈ ఉత్సవ పెద్దలుగా ఉండేలేకపోయారు. మండలంలోని కొండూరు పంచాయతీలోనూ ఇటీవల పలు సంఘటనలు చోటుచేసుకున్నాయి.

ఇవి కూడా రాజకీయ వాసనలు కలిగి ఉండటంతో పరిణామాలు ఎంతదూరం వెళతాయో అన్నది తేలకుండా ఉంది. ఒకరి మీద ఒకరు ఫిర్యాదులు చేసుకుంటున్నారు. మాంబట్టు పంచాయతీలోనూ అప్పుడే వర్గ రాజకీయాలు మొదలయ్యాయి. ఇక్కడ అధికార పార్టీలోనే రెండు వర్గాలు ఉన్నట్లుగా స్పష్టమవుతోంది. ఈ ప్రభావాలన్నీ అభివృద్ధి కార్యక్రమాల మీద పడతాయని స్థానికులు గగ్గోలు పడుతున్నారు. ప్రస్తుత ప్రశాంత వాతావరణంలో ఇవి మరింత ముదరకముందే పెద్దలతో పాటు అధికార యంత్రాంగం ఖచ్చితమైన బాధ్యత తీసుకోవాలని పలువురు కోరుతున్నారు.

## సూళ్లూరుపేటలో రాష్ట్రమంత్రులు



సూళ్లూరుపేట, అక్టోబర్ 13 ప్రభాతవార్త : సూళ్లూరుపేట పట్టణంలో రాష్ట్ర మంత్రులు పెద్దిరెడ్డి రామ చంద్రారెడ్డి, ఉప ముఖ్యమంత్రి ముత్యాలనాయుడు, మంత్రి కె.నారాయణస్వామి గురువారం సందడి చేశారు. పట్టణంలోని మాజీ వ్యవసాయ మార్కెటింగ్ కమిటీ ఛైర్మన్ పెమ్మారెడ్డి మునికృష్ణారెడ్డి ఇటీవల మృతిచెందారు. ఆయన ఉత్తర క్రియల్లో పాల్గొనేందుకు మంత్రులు సూళ్లూరుపేటకు వచ్చారు.ముని కృష్ణారెడ్డి కుమారుడు పెమ్మారెడ్డి త్రిలోక్‌చంద్రారెడ్డి వైసీపీలో ఉంటూ కీలక నేతగా పనిచేస్తుండటంతో మంత్రులు త్రిలోక్‌చంద్రారెడ్డి తండ్రి ఉత్తర క్రియలకు హాజరయ్యారు. ఉత్తరక్రియలకు హాజరైన మంత్రులు పెమ్మారెడ్డి మునికృష్ణారెడ్డి చిత్రపటానికి ఘనంగా నివాళి అర్పించారు. సూళ్లూరుపేటకు వచ్చిన మంత్రులకు చెంగాళమ్మ ఆలయ ట్రస్టుబోర్డు ఛైర్మన్ దువ్వూరు బాలచంద్రారెడ్డి, కళత్తూరు రామ్మోహన్‌రెడ్డి, కళత్తూరు జనార్ధన్‌రెడ్డి, కళత్తూరు శేఖర్‌రెడ్డి, గోగుల తిరుపాల్, పముజుల విజయలక్ష్మి, ముంగర శేషారెడ్డి, మునిప్రసాద్ తదితరులు స్వాగతం పలికారు.

## కాణిపాకంలో వైభవంగా సంకటహర గణపతివ్రతం



కాణిపాకం, అక్టోబర్ 13 ప్రభాతవార్త: కాణిపాకం శ్రీవరసిద్ధి వినాయకస్వామి దేవస్థానంలో గురువారం సంకటహర గణపతివ్రతంను వైభవంగా నిర్వహించారు. ప్రతినెలా పౌర్ణమి అనంతరం సంకట హరచతుర్థి రోజున ఈవ్రతంను నిర్వహించడం ఆనవాయితీ. గత నెలలో ఆలయంలో వార్షిక బ్రహ్మోత్సవాలు జరుగుతున్నందున సంకటహర చతుర్థి వ్రతాన్ని రద్దు చేశారు. తిరిగి ఈనెలలో యథావిధిగా నిర్వహించారు. ఈమేరకు ప్రధాన ఆలయంలోని అలంకార మండపంలో అర్చకులు ఈ వ్రతాన్ని నిర్వహించారు. ఈసందర్భంగా ఆలయం నుండి సిద్ధి బుద్ధి సమేత గణనాధుని ఉత్సవ మూర్తులను మంగళవాయిద్యాల నడుమ అలంకార మండపంకు తీసుకువచ్చి వుంచి వేదపండితుల మంత్రోచ్ఛారణ నడుమ అర్చకులు వ్రతాన్ని శాస్త్రోక్తంగా నిర్వహించారు. ఉదయం 11 గంటలకు, సాయంత్రం 5 గంటలకు రెండు దఫాలుగా ఈవ్రతాన్ని నిర్వహించారు. అనంతరం భక్తులకు తీర్థప్రసాద ములను అందజేశారు. భక్తులు భారీగా తరలిరావడంతో అలంకార మండపం కిక్కిరిసింది. కార్యక్రమంలో ఆలయ ఛైర్మన్ ఎ.మోహన్‌రెడ్డి, ఏఈఓ విద్యాసాగర్‌రెడ్డి, సూపరెండెంట్‌లు కోదండపాణి, రవి తదితరులు పాల్గొన్నారు.

## ప్రైవేట్ బస్సులను అడ్డుకున్న ఆర్టీసీ అధికారులు

### - ప్రయాణీకుల ఆగ్రహం.. బస్సుల స్టాపింగ్‌పై వివాదం !!



కుప్పం, అక్టోబర్ 13 ప్రభాతవార్త : కుప్పంలో గురువారం ఆర్టీసీ అధికారులు ప్రైవేట్ బస్సులను బస్టాండు ప్రాంతంలో అడ్డుకున్నారు. దీంతో ప్రయాణీకులు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఈ విషయంగా ఆర్టీసీ డిఎం టికె స్వామి తహశీల్దార్ సురేష్‌బాబుకు ఫిర్యాదు చేశారు. చర్చల అనంతరం శుక్రవారం ఆర్టీఒ సమస్యను వచ్చి పరిశీలిస్తారని తహశీల్దార్ తెలిపారు. తరచూ బస్సుల స్టాపింగ్‌పై వివాదం జరగడం గమనార్హంగా మారింది. కుప్పం పట్టణంలోని ఆర్టీసీ డిపో ముందర ప్రాంతంలో గతంలో ప్రైవేట్ బస్టాండు నిర్వహించేవారు. ఇక్కడనుంచి కెజిఎఫ్, బెంగళూరు, కృష్ణగిరి ప్రాంతాలకు బస్సులు తిరుగుతుండేవి. అయితే పట్టణంలో ట్రాఫిక్ సమస్య నెలకొంటోందని గతంలో అధికారులు ప్రైవేట్ బస్టాండును స్థానిక బైపాస్ రోడ్డులో గల పూల మార్కెట్ ఎదుటకు తరలించారు. దీంతో తమకు తీవ్ర ఇబ్బందిగా మారుతోందని ప్రయాణీకులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. గతంలో పట్టణ నడిబొడ్డున ఉన్న ప్రైవేట్ బస్టాండుకు చేరుకుని ప్రయాణాలు చేసేవారమని ప్రస్తుతం అక్కడ బస్సులు లేకపోగా నడుచుకుని వెళ్లి ప్రైవేట్ బస్టాండుకు చేరాలని వాపోతున్నారు. అలా కాక ఆటోలను ఆశ్రయిస్తే 50రూ.లు చెల్లించాల్సి వస్తోందన్నారు. ప్రైవేట్ బస్టాండుకు ఆర్టీసీ లింక్ రోడ్డు మార్గంలో వెళ్లిరావాలని రాత్రిపూట ఈ మార్గంలో వెళ్లాలంటే లైట్లు లేక చీకట్లు అలుముకుంటున్నాయని మహిళలు భయాందోళనలు చెందుతున్నారు. ప్రజల సౌకర్యార్థం పట్టణంలో ప్రైవేట్ బస్సులకు అనుమతిస్తే ప్రజలకు అనుకూలంగా ఉంటుందని మున్సిపల్ రెండో వైస్ ఛైర్మన్ హఫీజ్ కోరారు. అధికారులు కూడా ప్రజల ఇబ్బందులు అర్థం చేసుకోవాలని ఆయన పేర్కొన్నారు.

## ప్రజా సంక్షేమం కోసం సిఎం నిరంతర కృషి :ఎమ్మెల్సీ



కుప్పంరూరల్, అక్టోబర్ 13 ప్రభాతవార్త : రాష్ట్ర ప్రజల సంక్షేమం కోసం సిఎం వైఎస్ జగన్మోహన్‌రెడ్డి నిరంతరం కృషి చేసినట్లు ఎమ్మెల్సీ, జిల్లా వైకాపా అధ్యక్షుడు కెఆర్‌జె భరత్ పేర్కొన్నారు. గురువారం మోట్లచేను పంచాయతీ చిన్న ఒబ్బలో గడప గడపకు మీ ప్రభుత్వం కార్యక్రమం ఆయన చేపట్టారు. ప్రతి ఇల్లు తిరిగి ప్రభుత్వ పథకాలు అందుతున్నాయా లేదా అని అడిగి తెలుసు కున్నారు. ప్రజల కష్టసుఖాలు తెలుసుకు నేందుకే గడపగడపకు కార్యక్రమం చేపట్టినట్లు తెలిపారు. 2024 ఎన్నికల్లో తనను గెలిపిస్తే మరింత అభివృద్ధి చేస్తామన్నారు. అనంతరం గ్రామంలో పార్టీ పతాకావిష్కరణ చేశారు. కార్యక్రమంలో మండల కన్వీనర్ హెచ్‌ఎం మురుగేష్, ఎంపిపి కుమారి అశ్విని మురుగేష్, జడ్పీటిసి ఎడిఎస్ శరవణ, పిఎసిఎస్ ఛైర్మన్ తిమ్మోజి గౌడు, ఎంపిటిసి తిమ్మరాయన్, జివి రమేష్ తదితరులు పాల్గొన్నారు.

## వైకాపా పాలనలో కుప్పంలో అభివృద్ధి శూన్యం

### -మాజీ ఎమ్మెల్సీ గౌనివారి



రామకుప్పం, అక్టోబర్ 13 ప్రభాతవార్త : మూడున్నర ఏళ్ల వైకాపా పాలనలో కుప్పంలో జరిగిన అభివృద్ధి శూన్యమని మాజీ ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు, చంద్రబాబు కార్యదర్శి మనోహర్, రాష్ట్ర నేత మునస్వామి, మండల అధ్యక్ష ప్రధాన కార్యదర్శులుఆనందరెడ్డి, నరసింహులు పేర్కొన్నారు. గురువారం జరిగిన దేశం కార్యకర్తల సమావేశంలో వారు మాట్లాడారు. పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికల్లో తెదేపా అభ్యర్థి శ్రీకాంత్‌ను గెలిపించా లన్నారు. డిగ్రీ పూర్తి చేసిన వారు ఓటర్లుగా నమోదు చేసుకోవాలన్నారు. తెదేపా పాలనలో అధినేత చంద్రబాబునాయుడు చేపట్టిన అభివృద్ధి పనులను ప్రజల్లో తీసుకెళ్లాలన్నారు. గ్రామాలకు రోడ్లు, నీటి పథకాలు, పాఠశాలలు, కళాశాలలు, వైద్య సౌకర్యాలు కల్పించిన ఘనత తెదేపా ప్రభుత్వందేనన్నారు. 480కోట్లతో హంద్రీ-నీవా పనులు 90శాతం పూర్తి చేశామన్నారు. కుప్పానికి 1600కోట్ల నిధులు చంద్రబాబు మంజూరు చేస్తే వైకాపా ప్రభుత్వం రద్దు చేసిందన్నారు. కుప్పంలో దేశం శ్రేణులపై అక్రమ కేసులు పెట్టి వేధింపులకు గురి చేస్తున్నారన్నారు. సమావేశంలో పలువురు నేతలు, కార్యకర్తలు పాల్గొన్నారు.

## మండుటెండలో మోకాళ్ళపై నిలబడి బీమాఏజెంట్ల నిరసన



శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 ప్రభాతవార్త : కేంద్ర జాయింట్ యాక్షన్ కమిటీ ఆదేశాల మేరకు దేశంలోని అన్ని ఎల్ఐసి బ్రాంచి కార్యాలయాల్లో గత నెల సెప్టెంబర్ 1వ తేదీ నుంచి అంచెలంచెలుగా జెఎసి ఆధ్వర్యంలో ఏజెంట్లు ధర్నాలు చేస్తున్నారు. ఈనేపథ్యంలో గురువారం శ్రీకాళహస్తి ఎల్ఐసి బ్రాంచి కార్యాలయంలో బీమా ఏజెంట్లు మండుడెండలో మోకాళ్ళపై నిలబడి నిరసన ప్రదర్శన, ధర్నాను నిర్వహించారు. పాలసీదార్లు మరియు ఏజెంట్ల యొక్క న్యాయపరమైన డిమాండ్లను పాలసీలకు ఇచ్చే బోనస్‌రేట్లు పెంచడం, పాలసీలపై విధించే జిఎస్టీని రద్దుచేయడం, పాలసీలపై ఇచ్చే రుణాల వడ్డీ రేట్లు తగ్గించడం, ఏజెంట్లకు గ్రూప్ ఇన్సూరెన్స్ స్థాయి రూ.25లక్షలు వరకు పెంచడం, ఏజెంట్లు అందరికీ మెడిక్లైంలను వర్తింపచేయాలని, జాతీయ స్థాయిలో ఏజెంట్లకు రూ.100కోట్లతో సంక్షేమ నిధిని ఏర్పాటు చేయాలని స్థానిక ఎల్ఐసి ఏజెంట్లు అందరు బుధవారం ఉదయం నుంచి సాయంత్రం వరకు స్థానిక జయరాంరావువీధిలోని కార్యాలయం వద్ద శాంతియుతంగా ధర్నా నిర్వహించారు.తమ డిమాండ్లు సాధించే వరకు వినూత్నమైన రీతిలో ధర్నాలు, నిరసన ప్రదర్శనలు చేయడం జరుగుతుందని బ్రాంచ్ జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు తెలిపారు. సమావేశంలో జెఎసి నాయకులు సన్నారెడ్డి నారాయణరెడ్డి, మేళాగారం సుబ్రమణ్యంరెడ్డి, శ్రీమన్నారాయణ, సతీష్, రాధాకృష్ణయ్య, బాబురావు, గోవిందరెడ్డి, మస్తానయ్య, రామచంద్రారెడ్డి, చిట్టి, హరిబాబు, సుధాకర్‌నాయుడు, రామచంద్రయ్య, పద్మనాభయ్య, చెంగయ్య, శివప్రసాద్, సుబ్బారావు, మురళీ, ఈశ్వర్, వెంకయ్య, మునిరాజ, సునీల, రమణమ్మ, మీన, నీరజ, భాస్కర్, అర్జున్, సుబ్రమణ్యం, హేమకుమార్, వాణి, మునిరత్నంరెడ్డి, రఘురామయ్య తదితరులు పాల్గొన్నారు.

## జాతీయస్థాయి ప్రదర్శనకు ఎంపికైన అంకుర సంస్థలు

తిరుపతిరూరల్, అక్టోబర్13 ప్రభాతవార్త: దేశ రాజధాని ఢిల్లీలో ఈనెల 17, 18వ తేదీలలో పూసా మైదానంలో ప్రధాని నరేంద్ర మోడీ పాల్గొననున్న అంకుర సంస్థల ప్రదర్శనశాలకు (పి.యం.కిసాన్ సమ్మేళన్) ఆర్.కె.వి.వై.ఆర్ రఫ్తార్ సహకారంతో ఆచార్య ఎన్.జి.రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయ, ప్రాంతీయ పరిశోధనా స్థానంలో అమలవుతున్న ఆంగ్రూ అగ్రి బిజినెస్ ఇంక్యుబేటర్ ద్వారా శిక్షణ, ఆర్థిక సహకారం పొంది అభివృద్ధి చేసిన 10 వ్యవసాయ, అనుబంధ అంకుర సంస్థలను అనుమతించడం ఎంతో గర్వకారణమని సహ పరిశోధనా సంచాలకులు డాక్టర్ పి.రాజశేఖర్ తెలిపారు. కేంద్ర వ్యవసాయ మంత్రిత్వశాఖ ప్రతిష్టాత్మకంగా జరుపుతున్న ఈ జాతీయ స్థాయి ప్రదర్శనశాలలో ప్రధానమంత్రి పాల్గొని, అంకుర సంస్థల ఔత్సాహికులతో కలవనున్నారు. దక్షిణ భారతదేశంలోని వ్యవసాయ విశ్వవిద్యాలయాల ద్వారా అమలవుతున్న ఇంక్యుబేటర్‌లలో అత్యధికంగా ఆచార్య రంగా వ్యవసాయ విశ్వవిద్యాలయం ద్వారా అభివృద్ధి చేసిన 10 అంకుర సంస్థలను మంత్రిత్వ శాఖ అనుమతించడం సంతోషించదగ్గ విషయమని ప్రిన్సిపల్ ఇన్వెస్టిగేటర్ డాక్టర్ బాలహుస్సేన్‌రెడ్డి తెలిపారు. శ్రీకాకుళం జిల్లా సింగూరు రాజేష్‌కు చెందిన గ్రీన్ గేర్స్ అగ్రిటెక్ కంపెనీ, తిరుపతిజిల్లాకు బి.సరళకుమారికి చెందిన ఇన్‌స్టాంట్ రైసిపీస్ ప్రవేట్ లిమిటెడ్, అనంతపురం జిల్లా వై.గణేష్ కుమార్‌కు చెందిన నివేదితా మోటర్స్ ప్రవేట్ లిమిటెడ్, హైదరాబాద్‌కు బి.ఆశాలత చెందిన జనని ఆగ్రో పుడ్స్, ఎన్.టి.ఆర్.జిల్లా తౌషీఫ్ అహ్మద్‌కు చెందిన తౌష టెక్నాలజీ ఇన్నొవేషన్స్, బెంగళూరుకు చెందిన ఎస్.జైకుమార్ ఫార్మిటోపియా ప్రవేట్ లిమిటెడ్, కోయంబత్తూరు చెందిన జనని శాంతమూర్తి యువర్ ఫార్మ్ అగ్రిటెక్, పుణేకు చెందిన కుమారి దివ్యప్రభ భోస్లే వసుమర్థిని క్యాటిల్ ఫీడ్స్ ప్రవేట్ లిమిటెడ్, , మన్యం జిల్లా డి.బాబురావుకు చెందిన డి.బి.ఆర్. అగ్రిమార్ట్ ప్రవేట్ లిమిటెడ్, చిత్తూరు జిల్లా జి.గురుమూర్తి చెట్టికి చెందిన గురు అగ్రికల్చర్ ఎక్విప్‌మెంట్స్ సంస్థలు పాల్గొనున్నాయని తెలిపారు. వీరితో పాటు బిజినెస్ మేనేజర్ డాక్టర్ నరేష్‌రెడ్డి, అసిస్టెంట్ మేనేజర్ లక్ష్మీ తులసి పాల్గొంటారని తెలిపారు.

## అనుమతించిన క్వారీల్లో విధిగా పనులు నిర్వహణ : కలెక్టర్ ఆదేశం

చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త: జిల్లాలో ప్రభుత్వ నిబంధనల మేరకు అనుమతి పొందిన క్వారీల్లో పనులు చేపట్టేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ హరినారాయణన్ అధికారులను ఆదేశించారు. కలెక్టరేట్‌లో గురువారం కలెక్టర్ హరినారాయణన్ మైనింగ్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు అధికారులు, క్వారీ యాజమానులతో సమావేశం నిర్వహించారు. ఈ సమావేశంలో కలెక్టర్ మాట్లాడుతూ జిల్లాలో ప్రభుత్వ నిబంధనల మేరకు 995 జల్లి, గ్రానైట్ క్వారీలు అనుమతి పొందివున్నాయన్నారు. ఇందులో ప్రస్తుతం 485 క్వారీలు, జల్లి ఫ్యాక్టరీల్లో ఎలాంటి కార్యకలాపాలు జరుగడం లేదన్నారు. ప్రభుత్వం అనుమతించిన జల్లి, గ్రానైట్ క్వారీల్లో సత్వరం పనులు జరిగేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్ అధికారులను ఆదేశించారు. ప్రభుత్వం అనుమతించిన క్వారీలు నిరర్థకంగా వుంటే ప్రభుత్వానికి ఆదాయం లభించదన్నారు. ఈ సందర్భంగా జల్లి, గ్రానైట్ క్వారీల యాజమానులు కలెక్టర్‌తో మాట్లాడుతూ తాము కొన్ని సమస్యలు ఎదుర్కొంటున్నామని వీటిని ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళి పరిష్కరించాలని కోరారు. దీనిపై కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా స్థాయిలో జల్లి, గ్రానైట్ క్వారీ యాజమానులకు వున్న సమస్యలను ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్ళడం జరుగుతుందన్నారు.జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్, మైనింగ్ అధికారులు, పొల్యూషన్ బోర్డు అధికారులు, జల్లి, గ్రానైట్ క్వారీల యాజమానులు పాల్గొన్నారు.

## వికేంద్రీకరణ చారిత్రాత్మక నిర్ణయం



చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త: రాష్ట్ర ప్రభుత్వం వికేంద్రీకరణ నిర్ణయం తీసుకోవడం చారిత్రాత్మకమైనదని చిత్తూరు పార్లమెంటు వైఎస్ఆర్‌సిపి లీగల్ సెల్ న్యాయవాదులు పేర్కొన్నారు. చిత్తూరు ప్రెస్‌క్లబ్‌లో గురువారం చిత్తూరు పార్లమెంటు వైఎస్ఆర్‌సిపి లీగల్ సెల్ అధ్యక్షుడు సూర్యప్రతాప్‌రెడ్డి, చిత్తూరు నగర డిప్యుటీ మేయర్ ఆర్.చంద్రశేఖర్, రాష్ట్ర వైకాపా కార్యవర్గ సభ్యుడు గుణశేఖర్‌రెడ్డిలు ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ మూడు రాజధానుల ద్వారానే రాష్ట్రంలోని 26 జిల్లాలు అభివృద్ధి చెందుతాయని ఆశాభావం వ్యక్తం చేశారు. కర్నూలులో హైకోర్టు ఏర్పాటును తాము సమర్థిస్తున్నామన్నారు. సిఎం వైఎస్ జగన్ ముందు చూపులో రాష్ట్రంలోని అన్ని ప్రాంతాలు అభివృద్ధి చెందాలని భావించి ఈ నిర్ణయం తీసుకోవడం జరిగిందన్నారు. మూడు రాజధానులు ఏర్పాటు అయితే వైద్య, విద్య, వ్యాపార, వాణిజ్య రంగాలు విస్తృతంగా అభివృద్ధి చెంతుతాయన్నారు. శివరామకృష్ణ కమిటీ సభ్యులు స్పష్టం చేస్తున్నప్పటికీ ప్రతిపక్ష పార్టీ నాయకులు తమ స్వలాభం కోసం అమరావతిలో బినామీలను కాపాడుకోవడానికి అమరావతి రైతుల పాదయాత్ర చేపట్టిందన్నారు. ఓ సామాజిక వర్గానికి చెందిన రియల్ ఎస్టేట్ వ్యాపారంను వృద్ధి చేయడానికి ప్రతిపక్షం ప్రజలను మోసం చేస్తోందని ఆరోపించారు. లక్షల కోట్ల రూపాయలు ఖర్చు చేసి అమరావతిని రాజధాని చేయడం కంటే విశాఖపట్నం, కర్నూలును పరిపాలన, న్యాయ రాజధానులు చేయడం ఉత్తమమని వారు పేర్కొన్నారు. మూడు రాజధానులకు రాష్ట్ర ప్రజలు మద్దతు ఇస్తున్నారనే విషయంను తెలుగుదేశం నాయకులు గుర్తించాలన్నారు. వైకాపా లీగల్ సెల్ నాయకులు కిషోర్‌రెడ్డి, కన్నా, వాసురెడ్డి తదితరులు పాల్గొన్నారు.

## గ్రామాల్లో వసతుల కల్పనే జగనన్న లక్ష్యం : మంత్రి రోజా



పుత్తూరురూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త: గ్రామాల్లో మౌలిక వసతుల కల్పనే ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి లక్ష్యమని జగనన్న స్వచ్ఛసంకల్పంతో గ్రామాలను అందంగా తీర్చిదిద్దుతున్నారని మంత్రి రోజా అన్నారు. గురువారం పుత్తూరు మండలంలోని రామకృష్ణాపురం సచివాలయ పరిధిలో రూ.20 లక్షలతో మంజూరైన సీసీ రోడ్లు, మురుగునీటి కాలువల నిర్మాణాల కోసం మంత్రి చేతుల మీదుగా భూమిపూజ నిర్వహించారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ అర్హులైన ప్రతి ఒక్కరికి ప్రభుత్వ పథకాలు అడక్కుండానే అందుతాయని అర్హులై ఉండి పథకాలు అందుకుంటే వెంటనే సచివాలయంలో సంప్రదించాలని సూచించారు. సర్పంచ్ విరిత ఆధ్వర్యంలో మంత్రి రోజాను గజమాలతో ఘనంగా సత్కరించారు. కార్యక్రమంలో ఎంపీపీ మునివేలు, ఎంపీడీవో ఇందిరమ్మ, తహసీల్దార్ రవిరాజు, సీఐ లక్ష్మీనారాయణ, పీఆర్ డీఈఈ వినోద్, ఆర్‌డబ్ల్యుఎస్ ఏఈ తరుణ్‌కుమార్, ఏపీఎం సుబ్బారెడ్డి, కౌన్సిలర్ ఏకాంబరం, వైస్ సర్పంచ్ పద్మావతి, సర్పంచ్ మురళి, నాయకులు బాబు చిరంజీవి, శ్రీనివా సులురెడ్డి, నారాయణరెడ్డి, అన్నా లోకనాథం, బుజ్జి నరసింహులు, మనోహర్‌రెడ్డి, దేవేందర్‌రెడ్డి, ఈవోపీఆర్‌డీ రవికుమార్, పంచాయతీ కార్యదర్శులు ముని నరేష్‌కుమార్, హరిత, సిబ్బంది పాల్గొన్నారు.

## భక్తిశ్రద్ధలతో సుబ్రహ్మణ్యేశ్వరుడికి ఊంజల్‌సేవ

పుత్తూరురూరల్, అక్టోబరు 13 ప్రభాతవార్త: పుత్తూరు పట్టణంలోని శ్రీవల్లి దేవసేన సమేత శ్రీ సుబ్రహ్మణ్యేశ్వరస్వామి ఆలయంలో కృత్తిక సందర్భంగా గురువారం స్వామివారిని అమ్మవారిని ఊంజల్‌సేవ కార్యక్రమం నిర్వహించారు. ఉదయం ఆలయంలో మూల ఉత్సవ విగ్రహాలకు ప్రత్యేక అభిషేకాలు, సాయంత్రం స్వామివారిని, అమ్మవారిని భక్తిశ్రద్ధలతో ఊంజల్‌సేవ కార్యక్రమాన్ని నిర్వహించారు. భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారికి, స్వామివారికి కర్పూర హారతులు ఇచ్చి మొక్కులు తీర్చుకున్నారు.

## మహిళపై అత్యాచార యత్నం - యువకుడు అరెస్టు

వడమాలపేట, అక్టోబరు 13 ప్రభాతవార్త: మహిళపై అత్యాచారానికి యత్నించి ఆమె ప్రతిఘటించడంతో మారణాయుధంతో దాడి చేసి గాయపరచిన యువకుడిని పోలీసులు అరెస్టు చేశారు. ఈ సంఘటన మండలంలోని సీతారామపురం ఆది ఆంధ్రవాడలో బుధవారం సాయంత్రం చోటు చేసుకుంది. సీతారామపురం గ్రామానికి చెందిన దూర్వాసులనాయుడుకు చెందిన పొలంలో సుబ్బయ్య కాపాలాదారుడిగా ఉన్నాడు. ఆయన కుమారుడు ఎల్లప్ప(13) నిరక్షరాస్యుడు. తండ్రికి అప్పుడప్పుడు పనుల్లో సహాయపడుతూ మిగిలిన టైంలో జులాయిగా తిరుగుతుంటాడు. ఆది ఆంధ్రవాడకు చెందిన వివాహిత బుధవారం సాయంత్రం మేకలు మేపుకుంటూ ఉండగా ఎల్లప్ప ఆమెను బలాత్కరించాడు. అప్రమత్తమైన ఆమె ఎల్లప్పను కొట్టి దుర్భాష లాడుతూ ఇంట్లో చెప్పి నీ అంతు చూస్తామని బెదిరించింది. దీంతో ఎల్లప్ప ఎక్కడ తనపై చెబుతుందోనని భయపడి ఆమెను హతమార్చేందుకు కత్తితో దాడి చేశాడు. బాధితురాలి బంధువు తులసికుమార్ ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసిన వడమాలపేట ఎస్ఐ రామాంజనేయులు ఎల్లప్పను అదుపులోకి తీసుకుని విచారిస్తున్నారు.

## రీ-సర్వే పనులు మరింత వేగవంతం : జెసి

చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త: జిల్లాలో భూముల రీ-సర్వేకి సంబంధించిన పనులు వేగవంతంగా జరుగుతున్నాయని జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీ ఇంతియాజ్‌కు వివరించారు. సిసిఎల్ఎ జాయింట్ సెక్రటరీ ఇంతియాజ్ గురువారం జాయింట్ కలెక్టర్లతో భూముల రీ-సర్వే అంశంపై వీడియో కాన్ఫరెన్స్ నిర్వహించారు. ఈ కాన్ఫరెన్స్‌కు కలెక్టరేట్ నుండి హాజరైన జాయింట్ కలెక్టర్ వెంకటేశ్వర్ మాట్లాడుతూ జిల్లాలో మొత్తం 666 గ్రామాల్లో డ్రోన్ సర్వే పూర్తి చేశామని, 146 గ్రామాలకు సంబంధించి గ్రౌండ్ ట్రూథింగ్ పూర్తి అయ్యిందన్నారు. అలాగే 124 గ్రామాలకు సంబంధించి డిఎల్ఆర్‌లు ఇవ్వడం జరిగిందని, 85 గ్రామాలకు ఫైనల్ ఆర్ఓఆర్ పూర్తి చేశామన్నారు. ప్రభుత్వం ఎడిట్ ఆప్షన్ ఇవ్వడంతో ఎలాంటి తప్పులు లేకుండా భూహక్కు పత్రాలకు వెరిఫికేషన్ జరుగుతుందన్నారు. అలాగే ఫైనల్ ఆర్ఓఆర్ ఇచ్చిన అనంతరం ఎడిట్ ఆప్షన్ చేయడానికి వీలు వుండదని కావున ముందుగానే తప్పులు ఎద్దైనా వుంటే పరిష్కరించుకోవాలన్నారు.

## జడ్పీ గెస్ట్‌హౌస్ నిర్మాణానికి శ్రీకారం

చిత్తూరు, అక్టోబర్ 13 ప్రభాతవార్త: జిల్లా కేంద్రం చిత్తూరులో శిధిలావస్థకు చేరుకొన్న జడ్పీ గెస్ట్‌హౌస్‌ను అదే స్థానంలో నూతనంగా నిర్మించడానికి చర్యలు ప్రారంభమయ్యాయి. జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి, పంచాయతీరాజ్ ఎస్ఇ చంద్రశేఖర్‌లు గురువారం శిధిలావస్థకు చేరిన జడ్పీ గెస్ట్‌హౌస్‌ను పరిశీలించారు. త్వరితంగా నిర్మాణ పనులు చేపట్టడానికి అనువుగా శిధిలావస్థకు గురైన జడ్పీ గెస్ట్‌హౌస్ ప్రాంగణంలో ఏపుగా పెరిగిన చెట్లను సత్వరం నిర్మూలించడానికి చర్యలు తీసుకోవాలని సిబ్బందిని ఆదేశించారు. అలాగే జడ్పీ గెస్ట్‌హౌస్ ముందు భాగం పూర్తిగా పడగొట్టి ఆదే స్థానంలో నూతనంగా గెస్ట్‌హౌస్ నిర్మించడానికి అవసమైన ప్రతిపాదనలు సిద్ధం చేయాలని పంచాయతీరాజ్ ఎస్ఇ చంద్రశేఖర్‌రెడ్డిని జడ్పీ సిఇఓ ప్రభాకర్‌రెడ్డి కోరారు.

## రూ. 40 లక్షలతో సచివాలయ భవనం ప్రారంభం

పుత్తూరు, అక్టోబరు 13 ప్రభాతవార్త : నగరి మునిసిపాలిటీ పరిధిలోని వికెఆర్ పురంలోని రూ. 40 లక్షల అంచనా వ్యయంతో నిర్మించిన సచివాలయ భవనాన్ని రాష్ట్ర టూరిజం శాఖ మంత్రి ఆర్.కె.రోజా గురువారం ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ రాష్ట్రంలో సుపరిపాలనకు సచివాలయ వ్యవస్థ ఒక ఉదాహరణ అని పేర్కొన్నారు. ఈ వ్యవస్థ ప్రారంభంలో పలు విమర్శలు వచ్చినప్పటికీ సచివాలయ పనితీరుతో పరిపాలన ప్రజల ముంగిటకు వెళ్లిందని తెలిపారు. కార్యక్రమంలో వైకాపా ప్రజా ప్రతినిధులు, నాయకులు పాల్గొన్నారు.

## వధూవరులకు మంత్రి పెద్దిరెడ్డిచే పెళ్లికానుక



శ్రీకాళహస్తి, అక్టోబర్ 13 ప్రభాతవార్త : పట్టణంలోని నిరుపేద మైనార్టీ పెళ్లి కుమార్తెకు మేనమామ సాంగ్యంను ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి అందిస్తున్న విషయం తెలిసిందే. ఈనేపథ్యంలో పట్టణంలోని 7వ వార్డులోనివాసం ఉంటున్న నిరుపేద కుటుంబానికి చెందిన షెహతాజ్‌కు వివాహం నిశ్చయమైంది. పెళ్లి కుమార్తె పేదరికాన్ని కుటుంబ సభ్యులు ఎంఎల్ఏ దృష్టికి తీసుకెళ్ళగా వెంటనే స్పందించిన ఆయన గురువారం రాష్ట్ర మంత్రి పెద్దిరెడ్డిరామచంద్రారెడ్డి చేతులమీదుగా మేనమామ సాంగ్యంగా టివి, బీరువా, డబుల్‌కాట్ మంచం, కిట్‌బాక్స్‌ను నూతన వధూవరులకు అందించి ఆశీర్వదించారు. కార్యక్రమంలో ఎంఎల్ఏ బియ్యపుమధుసూధన్‌రెడ్డి, ఆలయ ట్రస్టుబోర్డు సభ్యులు జయశ్యాం, పలువురు వైకాపా నాయకులు పాల్గొన్నారు.